నేటి దినపత్రిక
# సూర్య
www.surya.com

సోమవారం
15 జులై
2024
పేజీలు 8

అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్

## పెట్రోల్ బంకుల్లో సర్వసాధారణంగా మారిన మీటర్ ట్యాంపరింగ్..?



- బంకుల యజమానులకు కాసుల వర్షం
- వినియోగదారుడికి అందని కనీస వసతులు
- చోద్యం చూస్తున్న అధికారులు

# అడ్డగోలు దోపిడీ...!

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో నిలువు దోపిడీ జరుగుతోంది.. అడ్డగోలుగా అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు.. అతి తక్కువ సమయంలో అపర కుబేరులుగా అవతరించాలని అక్రమ మార్గాలను అన్వేషిస్తున్నారు.. అందిన కాడికి వినియోగదారులను దోచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం అటుగా కన్నెత్తి చూడని దుస్థితి.. కాసులను ఖజానాలో నింపుకుంటూ.. ప్రశ్నించిన వారికి అమ్మయ్యాలు ముట్టజెబుతూ.. తమ వ్యాపారాన్ని మూడు ట్యాంకులు.. ఆరు బంకులుగా కొనసాగిస్తున్నారు.. ఈ వ్యాపారానికి తిరుగులేదని కొత్త వ్యక్తులు సైతం ఈ రంగంలోకి దిగుతుండటం ఆశ్చర్యమేమి కాదు..

**నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు :** సామాన్య, మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా ముందు వరుసలో ఉండేది పెట్రోల్ బంకులేనని పలువురు చెప్పకనే చెబుతున్నారు.. ప్రజలకు నిత్యం అత్యవసర సమయంలో ప్రధానంగా పెట్రోల్, డీజిల్ తప్పనిసరి.. ఈ పెట్రోల్, డీజిల్ అమ్మే బంకులు మాత్రం నిత్య కళ్యాణం.. పచ్చ తోరణంగా నడుస్తున్నాయి.. లీటర్ కు 100 గ్రాముల చొప్పున నొక్కేయడం వీరికి అలవాటుగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.. కూలి పనులకు వెళ్లేవారి నుంచి నెల జీతగాడు, అధికారులు, వ్యాపారస్తులు పూర్తిగా వాహనాలకు బానిసలుగా మారుతున్నారు. శరీర శ్రమ పక్కన బెట్టి బైకుల పైనే వెళ్లడం పరిపాటిగా మారింది. సైకిళ్ళు, నడక వంటి వ్యాయామం తగ్గడంతో వీరి బలహీనతే బంకు యజమానులకు కాసుల వర్షం కురిపిస్తోందనేది ప్రజల అభిప్రాయం. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచిన ప్రతిసారి లీటర్ కు రూపాయల్లో పెరుగుతుండగా తగ్గుదల విషయానికొస్తే పైసల్లో మాత్రమే తగ్గుతుంది. పెరుగుదలను చూసి కన్నీళ్లు పెట్టడం తప్పా, మార్చుకోలేనంత బలంగా ఈ బలహీనత ఏర్పడిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కానీ ప్రజలు వారి అలవాటును కొనసాగిస్తూ బంకుల యాజమాన్యాలకు కాసుల పంట పండిస్తున్నారు.

**అధికారుల అండదండలతో..!?..** పెట్రోల్ బంకుల్లో వినియోగదారులను నిలువునా దోచేస్తున్నారు. అధికారుల అండదండలతో బంకు యజమానులకు కాసుల వర్షం కురిపిస్తోంది. పెట్రోల్, డీజిల్ పై

మిగతా 3లో



## మైనార్టీల సంక్షేమానికి
# తోడ్పాటు

- మైనార్టీలందరూ ఐకమత్యంగా మెలగాలి
- వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది
- రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం,మేజర్‌న్యూస్:** వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, మైనార్టీలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో తోడ్పడుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం నగరంలోని రాజుపేటలో ఉన్న బిస్మిల్లా ఖాన్ షాదీఖానాలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొహరం సందర్భంగా 123 మంది ఆస్థానాల ముజావర్లకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున బ్యాంకు చెక్కులను మంత్రి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొహరం పండుగ దేవునికి నివాళులర్పించే కార్యక్రమమని, 40 రోజులు పైగా దుఃఖ దినాలుగా దీక్ష పూని కర్బలా మైదానంలో జరిగిన త్యాగాలకు ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా షియా సోదరులు ఈ

మిగతా 3లో

## సీఎం చంద్రబాబును కలిసిన అఖిల భారత పంచాయతీరాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు , ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉన్న ఐదో ఆర్థిక సంఘాన్ని ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రిని

మిగతా 3లో

## ది గుంటూరు ఓల్డ్ బేరింగ్ డీలర్స్ వెల్ఫర్ సొసైటీ సభ్యులందరిని ఆదుకుంటాం.

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో :** ది గుంటూరు ఓల్డ్ బేరింగ్ డీలర్స్ అండ్ రీ కండిషనర్స్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక ఆదివారం గుంటూరులో జరిగింది. ముఖ్యఅతిథిగా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తూర్పు

మిగతా 3లో



## మాచర్లలో కుక్కలు, కోతుల స్వైర విహారం

**మాచర్ల నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మాచర్ల పట్టణంలో రోజు రోజుకి కోతుల, కుక్కల బెడద ఎక్కువై పోతుంది.తాజాగా 25 వ వార్డు పరిధిలో జెండా చెట్టు వీధిలో నివాసం ఉంటున్న షేక్ మైమూన్ ను నిన్న రాత్రి ఇంటి వద్ద అరుగు మీద కుర్చుండగా వీధి కుక్కలు కరిచి గాయ పరిచాయి, అరుగు మీద ఉన్న షేక్ మైమూన్ పైకి 4 కుక్కలు ఎగబడి కరిచి తల పై భాగంలో కరిచాయి.తలకు బలంగా వాటి పళ్ల గాయం అయింది, ప్రస్తుతము మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. నిన్న చిన్న కాన్వెంట్ పక్కన నివాసం ఉంటున్న రమేష్ అనే

మిగతా 3లో

## వృద్ధుల ఆశ్రమంలో ఉచిత నేత్ర పరీక్షలు



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి రామనాథం చిన్న కోటయ్య, శివపార్వతమ్మ వృద్ధుల సేవా ఆశ్రమంలో ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు రోగులకు కంప్యూటర్ పై నేత్ర పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో అర్హులైన రోగులకు ఈ నెల 21వ తేదీన ఆశ్రమంలో ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నాటకరంగ మూల స్తంభాలు పుస్తకావిష్కరణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజస్వామి కళావేదికపై అజోవిభో కందాళం ఫౌండేషన్ సంస్కృతి సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, వాడ్రేవు సుందరరావు రచించిన నాటకరంగ మూల స్తంభాలు రచయితలు, నటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు పరివర్ధిత ప్రతి పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. సభకు అజోవిభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజ్యోత్సుల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సంస్కృతి అధ్యక్షులు సత్రాజు బాలచందర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, సినీ, రంగస్థల రచయిత బుర్రా సాయిమాధవ్, నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు, రంగస్థల, సినీనటుడు, రచయిత, దర్శకుడు వైఎస్ కృష్ణేశ్వరరావు, రంగస్థల నటుడు, దర్శకుడుని భానపూడి సుబ్బరాజు రచయితలు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, వాడ్రేవు సుందర్రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో రచయితలను ఘనంగా సత్కరించారు.

## అలరించిన సినీ సంగీత విభావరి




**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్, గీతాంజలి ఆర్కెస్ట్రా అండ్ ఈవెంట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఏషాం మస్తాని పాత హిందీ సినీగీతాల సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీ గాయకులు శ్రీలలిత, అమ్మపండు, పూజ, హేమమాలిని, సునంద, శరణ్య, నందిని, సింహ, విజయశ్రీ, కళ్యాణ్, పి.రాజశేఖర్‌లు తమ గాత్రధారణలో అలనాటి మేటి చిత్రాలలోని పలు మధురగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై అశోక్, రఫి, సాయి, మనోజ్, ప్యాడ్స్ ఈశ్వర్, రవి, గిటార్‌పై కన్నా, డ్రమ్స్‌పై శివప్రసాద్, తబలాపై విజయ్‌ఫాల్, శ్రీకాంత్, హనుమ లు వాయిద్య సహకారం అందించారు. మిమిక్రి శివ నిర్వహించిన మిమిక్రి కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సభలో ట్రస్ట్ కార్యదర్శి పి. రామచంద్రరాజును ఘనంగా సత్కరించారు. గీతాంజలి కళాకారులు, సంస్థ ఆర్గనైజర్ అమ్మపండు, సీనియర్ అడ్వకేట్ సాయికృష్ణ శ్రీనివాస్, రెడ్ క్రాస్ కోశాధికారి రవి శ్రీనివాస్, దొప్పలపూడి శ్రీనివాసరావు, షకూర్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలోని తెనాలి ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం..

- **ఆటోను ఢీకొన్న కారు.. ప్రమాదంలో బాలుడి మృతి**
- **మరో నలుగురికి తీవ్ర గాయాలు**
- **బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మానవత్వం..!**
- **క్షతగాత్రులకు మెరుగైన వైద్యం కొరకు ఆదేశాలు**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మానవత్వం చూపారు. మంగళగిరిలోని తెనాలి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అటు వెళ్తున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రమాదాన్ని గమనించి కాన్వాయ్ ఆపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఆటోను కారు ఢీకొంది ఈ ఘటనలో ఆటోలో ప్రయాణం చేస్తున్న సంవత్సరం పాప అక్కడికక్కడే మృతి చెందింది పాప తల్లిదండ్రులతో పాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి అదే సమయంలో విజయవాడ నుండి గుంటూరు వెళుతున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రమాదాన్ని గమనించి కారు ఆపారు. దగ్గరుండి ఆటోలో ఉన్న క్షతగాత్రులను మంత్రి బయటికి తీయటానికి సిబ్బందితో పురమాయించారు అనంతరం మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ ఘటనలో సంవత్సరం పాప అక్కడికక్కడే మృతి చెందటం తల్లిదండ్రులను తీవ్ర కలతకు గురిచేసింది. వారి రోదనలు అరణ్య రోదనగా ఉన్నాయి. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ సిఐ ఎస్సై పోలీసులు హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు ఈ ప్రమాదం తో బైపాస్ ఫ్లై ఓవర్ ప్రాంతంలో కిలోమీటర్ మేర కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.

## సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ అనూష



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అన్నారు. వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. వాతావరణంలో సీజన్ మారినప్పుడల్లా క్రిములు కూడా మారుతాయన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, నీరు కలుషితం అవడం జరుగుతాయన్నారు. దీంతో నీటి నిల్వలు వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు, నీటి కలుషితం వలన కామెర్లు, వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. వాతావరణం మారినప్పుడు చల్లగాలి తగిలినప్పుడు దగ్గు, జలుబు, గొంతులో ఇన్ఫెక్షన్, జ్వరం తో పాటు శరీరంలో కఫం తొందరగా బయటికి రాదని, కఫం లోపల ఉండటం వలన త్వరగా ఇన్ఫెక్షన్ చేరుతుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని జ్వరాలు ఎక్కువగా సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండడానికి దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, బయట ఆహారంకు దూరంగా ఉండి ఇంటిలో తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవాలని, బాగా ఉడికించిన పదార్థాలను తీసుకోవాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, రోగ నిరోధక శక్తి పెరగడానికి సి విటమిన్ ఉన్న పండ్లు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ఉచిత సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

## ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం ఏ.పి. మెజీషియన్స్ అసోసియేషన్ వారి 40వ ఇంద్రజాల మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు మెజిషియన్స్ ప్రదర్శించిన ఇంద్రజల ప్రదర్శన ప్రేక్షకులలను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమం అనంతరం దేవాలయ పాలకమండలి వారు అసోషియేషన్ బృందాన్ని ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షులు జె.వి.ఆర్., కార్యదర్శి డాక్టర్ ఆర్యల్, డాక్టర్ ఆర్.యల్.ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పరుగు, జీవితం రెండు ఒక్కటే: గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** పరుగు, జీవితం రెండు ఒక్కటేనని, ముందుకు సాగిపోవాలి కానీ, ఆగిపోకూడదని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం డీయన్ఐ సంస్థ ఆధ్వర్యంలో 5కే రన్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5 కే రన్ నవభారత్ నగర్ నుండి విద్యానగర్ కొరిటెపాడు, లక్ష్మీపురం, గార్డెన్స్, గుజ్జనగుండ్ల మీదుగా నవ భారత్ నగర్ కు చేరుకుంది.అనంతరం బెలూన్లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యినందుకు చాలా ఆనందంగా ఉంది. ఎవరి ఆరోగ్యం వారి చేతిలో ఉంటుందని, మెడిసిన్‌కు దూరంగా ఉండాలంటే వాకింగ్, రన్నింగ్, యోగా చేయాలన్నారు. మితమైన ఆహారం తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని, ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలంటే ప్రతిరోజు వ్యాయాయం చేయాలని సూచించారు.

పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసానిచ్చారు.ఆదివారం ఓ కార్యక్రమానికి హాజరయ్యి,వెళ్తున్న క్రమంలో పారిశుధ్య కార్మికులను చూసి కారును ఆపి వారిని పలకరించారు.ఈ సందర్భంగా వారి బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎదురుకుంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నదని, తగినంత మంది సిబ్బంది లేక పోవటంతో ఆ పనిభారం మొత్తం ఇతర సిబ్బంది మీద పడుతున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాదవితో తమ గోడు వెళ్లబోసుకున్నారు. అధికారులతో మాట్లాడి మీ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు.ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరావు, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు

# అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి ఎస్ సవిత





**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారిని ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు .అమ్మవారి ఆలయం నందు ఈనెల 7 నుంచి ఆషాడమాసం ఉత్సవాలు లో. భాగంగా తొలి ఆదివారం అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరణ చేయగా రెండో ఆదివారం గాజులతో అలంకరణ చేయిగా భక్తులకు దర్శనం ఇచ్చారు .కార్యక్రమానికి హాజరైన మంత్రి సవిత రాగా మేళతాళాలు మంగళ వాయిద్యాలు కోలాటం నడుమ అమ్మవారి బోనాలు తలపై పెట్టుకుని సమర్పించారు .అర్చకులు తారకనాథ్ సుబ్రమణ్య శర్మ మణిశర్మ ప్రదీప్ శర్మ వేదమంత్రాలు పట్టించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు . అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందించారు .తదుపరి ఎస్ఎం గార్డెన్స్ లో అమ్మవారి నైవేద్యమైన పొంగళ్లను మహిళలు తయారు చేయగా తదుపరి బోనాలను అందించారు . సుదూర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలి రావడంతో ఆలయ అధికారులు డిసిహెచ్ రెడ్డి ట్రస్ట్ దేవాభక్తుని రంగ ప్రసాదులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలపకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయగా భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు .మంత్రి రాకతో నియోజకవర్గ మండల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జానకి దేవి , భూలక్ష్మి కె శ్రీ అనిత గడ్డిపాటి అపర్ణ యే ళ్ళ జయలక్ష్మి మాణిక్యం పసుపులేటి సాయి చైతన్య దేశం పార్టీ నాయకులు తోటకూర సీతారామయ్య ,ఎం. వెంకటేశ్వరావు నాయుడు సీతయ్య, ఎం. శ్రీనివాసరావు , వాసు , రామారావు ,కొరిటాల సురేష్ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ మహిళలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్



**తాడికొండ, మేజర్ న్యూస్ :** బండ్ల కోటేశ్వరరావు మిత్రమండలి సారధ్యంలో కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వారి సహకారంతో తాడికొండ గ్రామంలోని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ఈసీజీ, షుగరు, బిపి, జనరల్ మెడిసిన్, ఎముకలకు సంబంధించి పరీక్షలు ఉచితంగాచేసి సమస్యలు ఉన్నవారికి మందులు కూడా ఉచితంగానే పంపిణీ చేయటం జరిగినది. కొంతమందిని పెద్ద సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఉచిత బస్సు సౌకర్యంతో వారి హాస్పటల్ తీసుకొనిపోయి పెద్ద పరీక్షలు అలానే సర్జరీలు ఉచితంగానే చేస్తారని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు, ధనికుల హరిబాబు, షేక్ రఫీ, ఫజల్, నన్నేషా, మిక్కిలి కిరణ్, ఉండవల్లి రాజేష్, చొప్పర యాకోబు, చింతలలంక నాంచారయ్య, బసివి రెడ్డి, మోహన్ రెడ్డి, నీరుకొండ పెద్దబ్బాయి, ధనేకుల నాగేశ్వరరావు, కంటేటి అంజయ్య, పెద్ది తిరుపతిరావు, ధనికుల చిన్న, కందుల వెంకటేశ్వరరావు, ఇరుకులపాటి ముత్యాలు, గోగినేని పుల్లారావు, కరుణాకర్, హాస్పటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాచర్లలో కుక్కలు, కోతుల స్వైర విహారం

(మొదటిపేజీ తరువాయి)

వాటర్ వ్యాన్ డ్రైవర్ కుమార్తె ఇంటి ముందు ఆడుకుంటుండగా కోతుల గుంపు వచ్చి దాడి చేయటం తో ఆ పాప కాలికి గాయం అయింది.ఇలా రోజుకో సంఘటన జరుగుతుంది. డబ్బు ఉన్న వాళ్ళు ప్రైవేటు హాస్పిటల్ లలో చికిత్స తీసుకుంటున్నారు, ఈ రెండు రోజుల్లో జరిగిన ఘటనలు పేద కుటుంబాలలో జరిగినవే.వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.పట్టణంలోని ప్రజలు వీధి కుక్కలు, కోతుల దాడుల నుండి కాపాడవలసినదిగా మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు. కోతులు కుక్కలను పట్టి ప్రజలను కాపాడాలని ప్రజలందరూ అధికారులను విన్నవించుకుంటున్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన అఖిల భారత పంచాయతీరాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. శనివారం మధ్యాహ్నం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నాలుగో సారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్తు ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రి నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చారు.రాష్ట్రంలో ఉన్న ఐదో ఆర్థిక సంఘం సరిగా పనిచేయడం లేదని ఐదో ఆర్థిక సంఘం ప్రక్షాళన చేయాలని కోరారు.లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం పంపించే 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా రాష్ట్రానికి సకాలంలో వచ్చే పరిస్థితి ఉండదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తప్పకుండా విషయాన్నీ పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు నేపాల్.దేశంలోని రాజధాని ఖాట్మండు లో గల ప్రపంచ ప్రసిద్ధి చెందిన పశుపతినాథ్ దేవాలయం నుంచి తీసుకువచ్చిన పశుపతినాథ్ రుద్రాక్షలు, ప్రసాదాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందజేశారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మ అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్తు ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి గోళ్ళ మాల్యాద్రి నాయుడు పాల్గొన్నారు.

## ది గుంటూరు ఓల్డ్ బేరింగ్ డీలర్స్ వెల్ఫర్ సొసైటీ సభ్యులందరిని ఆదుకుంటాం.

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గం లో ఉన్నటువంటి ది గుంటూరు ఓల్డ్ బేరింగ్ డీలర్స్ అండ్ రీ కండిషనర్స్ వెల్ఫర్ సొసైటీ సభ్యులను అన్నివిధాలా ఆదు కుంటానన్నారు. కమిటీ సభ్యులందరూ ఏకధాటిగా కలిసి పని చేయాలని కలిసి పనిచేస్తేనే మరిన్ని ఫలితాలు అభివృద్ధి ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా ది గుంటూరు ఓల్డ్ బేరింగ్ డీలర్స్ అండ్ రీ కండిషనర్స్ వెల్ఫర్ సోసైటీ కి నూతనంగా నియమితులైన వారిని సొసైటీ సభ్యులు తమ సమస్యలు తెలియజేయగా వాటిని త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే నసీర్ ని ది గుంటూరు ఓల్డ్ బేరింగ్ డీలర్స్ అండ్ రీ కండిష నర్స్ వెల్ఫర్ సోసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, కార్పొరేటర్ చిష్టీ, బేరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాసీర్,అయుబే, ఇస్మాయిల్, మస్తాన్, మీర్జాహిదా యతుల్లా బిగ్, తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అడ్డగోలు దోపిడీ..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించలేని స్థితిలో ప్రజలు ఉన్నా అధికారుల అండదండలతో ప్రజలను మరింత దోచేసే కార్యక్రమాలను బంకు యాజమాన్యాలు చేపడుతున్నాయి. పెట్రోల్, డీజిల్ ను వాహనాలకు కొట్టే క్రమంలో పైసల రూపంలో కొన్ని బంకులు యాజమాన్యాలకు మిగిలిస్తున్నాయి. రోజు మొత్తంలో రూ.500 వరకు ఉంటుందని చెబుతున్నారు. ఇక మీటర్ ట్యాంపరింగులు, క్వాలిటీలో మిక్సింగులు చెప్పనవసరం లేదు. వాహనాల వెనుక వచ్చే వ్యక్తులకు కలిగే ఇబ్బంది వల్లే పెట్రోల్, డీజిల్ కలుషితమైందన్న విషయం వాహనదారుడికి తెలుస్తుందని అప్పటికే జరగాల్సిన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కనీస వసతులు కరువు..**

పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల కోసం ఉపయోగపడే విధంగా కనీస అవసరాలైన టైర్లకు ఉపయోగించే గాలి, త్రాగునీరు, మరుగుదొడ్లు ఉండాలి. కొన్ని బంకులు నిబంధనలు పాటిస్తున్నా మరికొన్ని బంకుల్లో అవి పనిచేయని పరిస్థితి నెలకొంది. ఇంకొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ బోర్డులు, బంకుల వద్ద ఉన్న స్టాక్ నిల్వలను సంబంధించిన బోర్డులు లేకపోవడం విశేషం. కేవలం ఆదిలో బంకులకు అనుమతులు పొందే సందర్భంలో మాత్రమే ఈ సదుపాయాలను ఫోటోల రూపంలో పొందుపరచి తద్వారా కంపెనీ అనుమతులను సంపాదించి, తదుపరి కంపెనీలకు సంబంధించిన సేల్స్ మేనేజర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ లకు దక్షిణ రూపంలో సమర్పించుకోవడంతో ఈ సదుపాయాలు వినియోగదారులకు దూరమవుతున్నాయి. పెట్రోల్ బంకుల అనుమతుల మంజూరు విషయంలో చేసే ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించే జిల్లా పౌరసరఫరాల శాఖ కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంది. ఇక ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా ఈ పంథాలోనే నడుస్తున్నారు. కంపెనీ అధికారులు కూడా కేవలం తమతమ టార్గెట్స్ కే ప్రాధాన్యత ఇస్తున్నారని అందుకే పరిస్థితి ఇలా తయారయిందని అంటున్నారు. ఇప్పటికైనా ఉమ్మడి గుంటూరు జిల్లాలో వందలకి పైన ఉన్న అన్ని కంపెనీల పెట్రోల్ బంకులను ఉన్నతధికారులు తనిఖీలు చేసి వినియోగదారుల డబ్బుకు పూర్తి స్థాయిలో లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు.

## మైనార్టీల సంక్షేమానికి తోడ్పాటు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమం జరుపుకుంటున్నారన్నారు. హైదరాబాద్ తర్వాత మచిలీపట్నంలోనే ఈ కార్యక్రమం ఎంతో బాగా చేస్తారని ముస్లింలందరూ ఐకమత్యంగా మెలగాలని, వారికి ప్రభుత్వపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. షియా సోదరులు మొక్కులు తీర్చుకోవడానికి ఆస్థానాలకు వస్తారని, ఆ ఆస్థానాలకు మరమ్మతులు చేపట్టి సున్నము వేయుట తదితర ఖర్చులకు గాను, ప్రస్తుతం మచిలీపట్నం నుండి 106 దరఖాస్తులు, పెడన నుండి 17 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేయు ప్రాంతాలను గుర్తించి వారికి కూడా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా అవకాశం కల్పించి ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. వచ్చే సంవత్సరం అధిక మొత్తం మంజూరు చేసేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. గతంలో కమ్యూనిటీ హాలు కోసం స్థలం గుర్తించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదని త్వరలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్థానాలకు ఇస్తున్న 5000 రూపాయలు ఆర్థిక సాయాన్ని వచ్చే సంవత్సరం పెంచేందుకు ప్రణాళిక ప్రకారం మంత్రితో కలిసి ప్రయత్నం చేస్తామన్నారు.

స్వాతంత్రం వచ్చాక ఎన్నడూ చూడని ఎన్నికలు ఈసారి చూసామని ఓట్ల శాతంతో పాటు మెజారిటీ కూడా గొప్ప మెజారిటీ ఇచ్చి కూటమిని గెలిపించారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి తమ భుజస్కంధాలపై భారం మోపారని, మా వంతు బాధ్యతగా పనిచేస్తామన్నారు. మచిలీపట్నంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 1.10 కోట్ల రూపాయలు మంజూరు చేయించి వచ్చే 2, 3 సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్నారు. అలాగే ఈద్గా ప్రహరీ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు వచ్చే 4 సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షమీ ఉన్నిసా, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం సోదరులు రషీద్ హుస్సేన్, ఇలియాస్ భాష,షేక్ అమీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంజిరెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు ప్రాంతంలోని ప్రజలు మెరుగైన వైద్య సేవలకు దూరంగా ఉన్నారని వారికి వారి ప్రాంతాల వద్దకు వచ్చి పలు రకాల టెస్టులను ఉచితంగా నిర్వహించి సలహాలు ఇవ్వడంతో పాటు కొద్ది మేర మందులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

## ఉద్యోగ విరమణ అభినందన సభ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వివిఎస్ కళ్యాణ మండపం నందు ఉత్తమ ఉపాధ్యాయుడు వి సి హెచ్ రామాచారి ఉద్యోగ విరమణ అభినందన సభ బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బివి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. న్యాయవాది పి జె లూక సభాధ్యక్షులు వ్యవహరించి మాట్లాడుతూ రమాచారి ఉత్తమ ఉపాధ్యాయునికి ఉండవలసిన లక్షణాలు, అంకితభావం, క్రమశిక్షణ కటోర దీక్ష దక్షతలుపుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెంపొందించడమే గాక రామాచారి పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటం ఆనందదాయకం అని కొనియాడారు. రామాచారి ని ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు నడిగడ్డ గ్రామస్తులు ఘనంగా దుశ్శాలువలు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, బోడెపూడి హనుమయ్య, ప్రముఖ కవి కేజే రమేష్,ఎన్ఆర్ హనుమంత ఆచారి,రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు సురేష్, ఎంఈఓలు ఎం.సాంబశివ రావు, ప్రసన్న,ఎస్ టి యు చంద్రజిత్తు యాదవ్, ఆవుల రమేష్ ,ప్రసాద్ ప్రముఖ మెజీషియన్ బ్రహ్మయ్య, భక్తుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బధిరుల పాఠశాలలో జీవి జన్మదిన వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని విటం రాజుపల్లి వద్ద గల బధిరుల పాఠశాల నందు శాసన సభ్యులు జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలను జీవి ఆంజనేయులు మక్కెన మల్లికార్జునరావు యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సతీమణి శ్రీమతి లీలావతి పాల్గొని బర్తడే కేకును కట్ చేసి మూగ చెవిటి విద్యార్థిని విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు నోటుబుక్కులు పెన్ను పెన్సిల్స్ స్వీట్స్ అందజేశారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మక్కెన మహేష్, దద్దాల కోటీశ్వరరావు, ముత్తినేని ఏడుకొండలు, మూతినేని ఆంజనేయులు, నలబోతుల శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఎమ్మెల్యే జీవీ జన్మదినోత్సవ వేడుకలు

### జీవి ఆంజనేయులు లీలావతి లాంటి పుణ్య దంపతులు దొరకటం నియోజకవర్గం అదృష్టం : మక్కెన

వినుకొండ, మేజర్ న్యూస్ : శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు 59వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో ఉన్నటువంటి శ్రీ కాశీనాయన ఆశ్రమం నందు టిడిపి సీనియర్ నాయకులు మక్కెన కొండలు యువ నాయకులు వీరాంజనేయులు ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవి ఆంజనేయులు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావులు హాజరయ్యారు. తొలుత ఆశ్రమంలో పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ నా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజక వర్గంలో అభిమానులు, నాయకులు చేపడుతున్న టువంటి సేవా కార్యక్రమాలను చూస్తే సంతోషంగా ఉందన్నారు. నాకు ఇంతటి ఘన విజయాన్ని అందజేసిన ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. అదేవిధంగా మక్కెన కొండలు,దావులూరి వీరాంజనేయులు సేవా కార్యక్రమాలను కొనసాగించాలని అభినందించారు. అనంతరం మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ జీవి ఆంజనేయులు లీలావతి లని ఆ దేవుడు మన వినుకొండ ప్రజానీకానికి ఇవ్వడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఆ పుణ్య దంపతులైన జీవి ఆంజనేయులు,లీలావతి లు గత 25 సంవత్సరాలుగా నియోజకవర్గంలో అందిస్తున్న టువంటి సేవా కార్యక్రమాలు చూస్తుంటే ఇక్కడి ప్రజలు నిజంగా చాలా అదృష్టవంతులు అనిపిస్తుంది అన్నారు. వారి సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అన్నారు. కార్యక్రమంలో నాదెండ్ల వెంకటరామయ్య, మక్కెన వెంకట్రావు, మాదాల కృష్ణ,సూరాబత్తిన హనుమంతరావు, మాదినేని ఆంజనేయులు, దావులూరి వెంకయ్య బాబు, మల్లాది శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





## జనసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు జన్మదిన వేడుకలను నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ కొంజేటి నాగ శ్రీను రాయల్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా 59 కేజీల భారీ కేక తెప్పించి జీవి ఆంజనేయులు చెత కేక్ కట్ చేయించారు. తదుపరి నాగశ్రీ రాయల్ ఆంజనేయులుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి మీడియాతో జీవీ మాట్లాడుతూ బ్రహ్మాండమైన కార్యక్రమానికి చేసిన నాగ శ్రీను రాయల్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి నాగశ్రీను రాయల్ నాయకులకి కార్యకర్తలకు భోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కన మల్లికార్జునరావు, నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు,వీర మహిళలు కార్యకర్తలు, మెగా అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# కంటి శుక్లాల వైద్య శిబిరానికి విశేష స్పందన

- వేలాదిగా తరలివచ్చిన వృద్ధులు
- శంకర్ ఆస్పత్రి మేనేజర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెరుగైన కంటి పరీక్షలు
- 1863 మందికి శుక్లాల ఆపరేషన్లు అవసరమని నిర్ధారణ





**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా స్థానిక నరసరావుపేట రోడ్ లోని గంగినేని ఫంక్షన్ హాల్ లో శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ, శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి శుక్లాల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శంకర కంటి ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్యులు వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరానికి 2585 మంది పరీక్షలకు హాజరు కాగా, వారిలో 1863 మంది వృద్ధులకు కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించినట్లు శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జివి రమణారావు, నిర్వాహకులు తెలిపారు. గత ఐదు రోజులుగా నియోజకవర్గంలోని బొల్లాపల్లి, నూజెండ్ల మండలాల్లో శివశక్తి ఫౌండేషన్ వైద్య శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. కంటి శుక్ల ఆపరేషన్లు అవసరమైన వారిని విడతల వారీగా గుంటూరు పెద్దకాకాని శంకర కంటి ఆసుపత్రికి బస్సులో తరలించి ఉచితంగా కంటి శుక్లాం ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలిపారు. కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జి మేనేజర్ శ్రీనివాసరావుకు, వైద్యులకు, సిబ్బందికి ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు అభినందనలు తెలిపారు.

# విద్యారత్న చేబ్రోలు మహేష్‌కు డాక్టరేట్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: కేజీ నుంచి పిజి వరకు గత 31 సంవత్సరాలుగా విద్యాసంస్థలను ఏర్పాటు చేసి లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పేద మధ్య తరగతి వారికి విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన మోడరన్ విద్యాసంస్థల అధినేత విద్యారత్న అవార్డు గ్రహీత డా. చేబ్రోలు మహేష్ కు అమెరికా దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయం మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్, గుల్మోహర్ హాల్ నందు ఆదివారం భారతీయుల కోసం మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమంలో పి.హెచ్.డి అవార్డును మహేష్ కు అందించారు. 1 నుండి 5వ తరగతి వరకు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, 6నుంచి 10వరకు కావూరు జడ్.పి.ఉన్నత పాఠశాలలో చదువుకుని ప్రతిభావంతుడైన విద్యార్థిగా గుర్తింపు పొందాడు.తన కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రతిరోజు అప్పాపురం నుంచి చిలకలూరిపేటకు వచ్చి చదువుకుంటూ ఇంటర్, డిగ్రీ స్థానిక యస్.సి.వి.యస్, డి.ఆర్.యన్.యస్. సి.వి.యస్ కళాశాలలో పూర్తిచేశాడు. సి.ఎ తోపాటు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి యమ్.కామ్.లో పి.జి. పట్టాను అందుకున్నారు. అనంతరం 1991లో అధ్యాపకుడిగా భాధ్యతలు చేపట్టారు.అందులోను కష్టమైన సబ్జెక్ట్ అకౌంట్స్ చెప్పడం లో తనదైన ముద్రతో విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్నారు. "విద్య నూటికి నూరు మార్కులకోసమే కాదు నూరేళ్ళ జీవితం కోసం కూడా" అనే నినాదంతో మోడరన్ విద్యాసంస్థలను 1993లో స్థాపించారు. చిలకలూరిపేటలో తాను స్థాపించిన విద్యా సంస్థలకు సంబంధించి నాణ్యమైన విద్యను అందించడంలో ఎక్కడా రాజీపడకుండా ముందుకు సాగాడు. ఈ నేపథ్యంలోనే అంచెలంచెలుగా ఎదుగుతూ తన సంస్థలో కే.జి నుంచి పి.జి వరకు లక్షలాది మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేలా కృషి చేశారు. ఈ కృషిలో మహేష్ సతీమణి చేబ్రోలు సుజాత సహకారం కూడా మరువలేనిది.మహేష్ కు ఇద్దరు పిల్లలు.కుమార్తె ప్రత్యూష విదేశాలలో యమ్.యస్ పూర్తి చేసి ప్రస్తుతం విద్యాసంస్థల డైరెక్టర్ గా భాధ్యతలు నిర్వహిస్తున్నారు. కుమారుడు సంతోష్ ప్రస్తుతం ఇంగ్లండ్ లోని ప్రముఖ విశ్వ విద్యాలయంలో యం.బి.ఏ. చేస్తున్నారు. సంతోష్ రాష్ట్ర, జాతీయ, అంతర విశ్వ విద్యాలయ స్థాయిలలో షటిల్ పోటీలలో ఎన్నో అవార్డులు అందుకున్నారు. మోడరన్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది దేశ విదేశాలలో ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారు. 2015 ఐ.ఎ.యస్ కేడర్ కు చెందిన మైలవరపు వెంకట కృష్ణ తేజ మోడరన్ విద్యాసంస్థలలోనే చదువుకున్నారు. చిలకలూరిపేట, మార్టూరు, త్రిపురాంతకం, అమలాపురం, కాకినాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు.ప్రధానంగా విద్యారంగంలో ఎనలేని కృషి చేసిన చేబ్రోలు మహేష్ సేవలను గుర్తించిన అమెరికా దేశంలోని మేరీల్యాండ్ స్టేట్ యూనివర్శిటీ డాక్టరేట్ ను ప్రకటించింది. అమెరికా వెళ్ళి డాక్టరేట్ అందుకోలేని భారతీయులకోసం న్యూ ఢిల్లీలో ఆదివారం మేరీల్యాండ్ యూనివర్శిటీ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి డాక్టరేట్ లను ప్రధానం చేశారు.దానికి హాజరై డాక్టరేట్ అందుకున్న చేబ్రోలు మహేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తన భాధ్యతను మరింత పెంచిందన్నారు. విద్యారంగం నందు విరివిగా సేవ చేసేందుకు దోహదపడు తుందన్నారు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన మహేష్ ను మాజీ మంత్రి, చిలకలూరిపేట యమ్.యల్.ఎ ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా అభినందించారు. పుర ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, విద్యారంగంలోని పలువురు అభినందించిన వారిలో ఉన్నారు.

## నెలరోజుల్లోనే పాలనలో ప్రజాప్రభుత్వం స్పష్టమైన ముద్ర : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిన నెలరోజుల స్వల్ప వ్యవధిలోనే పాలనపై స్పష్టమైన ముద్ర వేయడం ఎంతో సంతోషం, సంతృప్తిని కలిగిస్తోందన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. పైగా వైకాపా ప్రభుత్వం ఓడిపోతే సంక్షేమం ఆగి పోతుందని అభాండాలు వేసిన వారెవరూ ప్రజలకు మళ్లీ ముఖం చూపించుకోలేని స్థాయిలో సీఎం చంద్రబాబు సంక్షేమశకాన్ని చూపిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అదే స్ఫూర్తితో క్షేత్ర స్థాయిలో ప్రతిఒక్కరికీ ప్రచారం చేయాలని ప్రభుత్వం ప్రజలకు మధ్య పార్టీ కార్యకర్తలంతా సంధానకర్తలుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆదివారం చిలకలూరిపేట 13, 14వ వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రత్తిపాటి పుల్లారావు సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో మమేకమై వారి సమస్యలు ఆలకించారు. పట్టణ సమస్యలతో పాటు వార్డుల్లో నెలకొన్న సమస్యలు, నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సుదీర్ఘంగా చర్చించారు. అన్నీ పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో ప్రభుత్వ పథకాలు, అధికార పార్టీ ముఖ్యులపై విపక్ష వైకాపా చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ తిప్పి కొట్టాలన్నారు ప్రత్తిపాటి. మరీ ముఖ్యంగా తల్లికి వందనం పథకంపై వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 2019 ఎన్నికలకు ముందు ఇదే జగన్ రెడ్డి, అతడి సతీమణి ఊరువాడా తిరిగి ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అమ్మఒడి ఇస్తామని నమ్మించి మోసం చేశారని గుర్తు చేశారు. వారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లోఒక్కరికే అమ్మఒడి అనడంతో పాటు సవాలక్షకొర్రీలు పెట్టి లబ్దిదారుల సంఖ్య తగ్గించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆ లోపాలన్నీ సరిచేసి, ఇచ్చే సాయం కూడా పెంచి తల్లికివందనం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని చూస్తున్నారని తెలిపారు ప్రత్తిపాటి. ఇది ఓర్వలేక కడుపుమంటతో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమపద్ధతిలో నిలబెడుతున్నారన్నారని తెలిపారు.

# ఈ రోడ్డుపై ప్రయాణం ఎలా..?



క్రోసూరు, మేజర్ న్యూస్ మండలంని 88 తాళ్లూరు గ్రామం నుండి ఉయ్యేందన మీదుగా అనంతవరం గ్రామానికి వెళ్లే బీట్ రోడ్డు అధ్వాణంగా నెలకొంది. సదరు రోడ్డు అడుగడుగునా ఛిద్రమై రూపురేఖలు కోల్పోయింది. పెద్ద పెద్ద గుంతలతో ఉండటం తో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలకు కొన్ని రోజుల ముందు సదరు మార్గంలో నూతన రోడ్డు నిర్మాణానికి అప్పటి శాసనసభ్యులు నంబూరు శంకరరావు భూమి పూజా చేసినా నేటికి పైసా పని మొదలవ్వలేదు. ఇప్పటికయినా ప్రజాప్రతినిధులు స్పందించి నూతన రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## భక్తి శ్రద్ధలతో 75త్యాళ్లూరు గ్రామదేవతకు పొంగళ్ళు



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాళ్లూరులో గ్రామదేవత శ్రీదేశమ్మతల్లికి ఆదివారం పొంగళ్ళు సమర్పణ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆషాఢంలో సామూహికంగా శ్రీదేశమ్మతల్లికి ఉత్సవం జరుగుతుంది. ప్రభను కట్టుకుని మేళతాళాలతో మహిళలు పొంగళ్ళు, నైవేద్యాలు, పసుపుకుంకుమలు సమర్పించారు. రాత్రికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపు, మునసబు, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ పర్యవేక్షించారు.

## అమెరికాలోని తానా పాఠశాలకు ఛైర్మన్‌గా మాగులూరి భాను ప్రకాష్ నియామకం



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద ప్రవాస భారతీయ సంఘమైన తానాలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో అనుసంధానంగా.. మాతృభాష తెలుగుకు అత్యంత ప్రాధాన్యమిస్తూ అన్ని తరాల చిన్నారులకూ అమెరికాలోని పలు రాష్ట్రాలలో, అనేక నగరాలలో తెలుగు భాషను సరళ పద్దతిలో బోధించే ముఖ్య విభాగం "తానా–పాఠశాల"కు అధ్యక్షునిగా ఆంధ్ర రాష్ట్రంలోని పల్నాడు జిల్లా ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ మాగులూరి ఫౌండేషన్ అధినేత పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం గ్రామానికి చెందిన మాగులూరి భాను ప్రకాష్‌ను, నియమించారు ఈ సందర్భంగా ఆయన అమెరికా నుండి ఫోన్లో మీడియాతో మాట్లాడుతూ దేశభాషల యందు తెలుగు లెస్స అనే పదాన్ని గుర్తు చేసుకుంటూ, నాకు ఈ పదవి ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, నా కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెలుగు భాష అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలన సభ్యత్వ నమోదు



వినుకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని జన సైనికులు వీర మహిళలు నాయకులు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఉమ్మడి జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రామారావు ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు విడతలుగా విజయవంతం అయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ నాలుగవ విడతగా ఈ నెల 18 వ తేదీన మొదలై 28వ తేదీ వరకు సాగుతుంది అన్నారు.గతంలో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు.క్రియాశీలక సభ్యత్వానికి కావలసినవి ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,ఫోన్ నెంబర్,500 రూపాయలు నగదు అన్నారు.క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం వలన ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా,యాభై వేల రూపాయల వరకు ప్రమాద సమయంలో వైద్య ఖర్చుల బీమా,జనసేన పార్టీ ఏర్పాటు చేయబోయే కమిటీలలో ప్రాధాన్యత ప్రయోజనాలు ఉంటాయన్నారు.నాలుగవ విడతలోనూ బలమైన స్ఫూర్తితో జనసేన నాయకులు, జనసైనికులు,వీర మహిళలు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమష్టిగా ముందుకు తీసుకువెళ్లి,విజయవంతం చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లాయర్ నక్క రమణ రావు తెలియజేశారు.

## జీవి ఆంజనేయులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మద్దిరాల గంగాధర్



పెదకూరపాడు మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు కి ఆదివారం ఆయన కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి పెదకూరపాడు మండలానికి చెందిన మద్దిరాల గంగాధర్. గంగాధర్ మాట్లాడుతూ జీవి ఆంజనేయులుకి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని రాజకీయంగా ఉన్నతమైనటువంటి శిఖరాలను ఆయన అధిరోహించాలని మద్దిరాల గంగాధర్ కోరారు. జీవి ఆంజనేయులు సారథ్యంలో పల్నాడు ప్రజలకు కు సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించాలని గంగాధర్ తెలిపారు.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని ముప్పాళ్ళ సమీపంలో అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్ద తల్లి కొడుకును చంపేందుకు ప్రయత్నించిన ఘటనా స్థలాన్ని నరసరావుపేట అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ ప్లాంట్ లోని సిబ్బందిని, గ్రామస్తులను సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముద్దాయి శ్రీనివాసరావు ఆచూకీ తెలిసిన ఏంటనే పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని గ్రామస్తులను ఆయన కోరారు. ఆయన వెంట సిఐ సుధాకర్, ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ లు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని క్రోసూరు, పీసపాడు గ్రామాల విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని అన్నీ గ్రామాలలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ అధికారి బసవరాజు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మత్తుల నేపథ్యంలో సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని అయన కోరారు.

## పుట్టినరోజుకి మొక్కలు నాటిన అభిమానులు



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగుళూరు గ్రామం నందు శాసనసభ్యులు జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామస్తులు అందరి తరుపునుంచి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెయజేసారు.తమ ప్రియతమ నేత జీవి ఆంజనేయులు 59 వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఆయనని ఆదర్శంగా తీసుకొని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ నర్రా కిషోర్ ఆధ్వర్యంలో 59 మొక్కలు నాటడ తమ ప్రేమను చాటుకున్నారు.అనంతరం కేక్ కటింగ్ చేశారు. అల్పాహారంగా పులిహోర పంపిణీ కార్యక్రమం చేశారుఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ దొడ్డ ప్రసాద్, బొల్లా రమేష్, నర్రా రాజమ్మ తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా రాసి పొంగలి కార్యక్రమం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిత్య అన్నదాన ప్రధాన సేవకులు జాజులమాల్యాద్రి ఆధ్వర్యంలో కొండపైన వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద మహిళా సేవకుల ఆధ్వర్యంలో ఆదివారం మొక్కు బడిలో భాగంగా రాసి పొంగలి కార్యక్రమాన్ని చేశారు.తొలి ఏకాదశి పండుగ మూడు రోజులు పాటు జరుగుతున్న నరసింహ స్వామి దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాలకు సంబంధించి స్వామివారి వద్ద పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమానికి అంకురార్పణ చేయడం జరిగింది.పండుగ రోజున భక్తులకు ఉచిత త్రాగునీరు అన్న ప్రసాదం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణంలో ఉన్నటువంటి మహిళా భక్త బృందం పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనేనున్నారు.ఈ కార్యక్రమంలో బద్దిక నరసింహారావు, వెంకటేశ్వర్లు, రాము, మహిళా భక్త బృందం పాల్గొన్నారు.

# నా కుటుంబం ప్రజా సేవకు అంకితం

- నా తనయుడు హరీష్ కూడా పేదప్రజలకు సేవ చేస్తాడు
- వినుకొండకి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** తన కుటుంబం ప్రజా సేవకు అంకితం అని వారసత్వంగా తన తనయుడు హరీష్ కూడా శివశక్తి ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవ చేస్తాడని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాల్ నందు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అందత్వ నివారణ సంస్థ గుంటూరు, శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీవి ఆంజనేయులు, నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ తాను సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చానని, అనేక వడిదుడుకులు, సాధక బాధలు ఎన్నో అనుభవించానని, పేదల కష్టనష్టాలు చూసి సేవ చేయాలని అంకితభావంతో ముందుకు వచ్చాను అన్నారు. తన తల్లిదండ్రులు పేదరికంలో నన్ను కష్టపడి చదివించి ప్రయోజకుడ్ని చేశారని,విద్యార్థి దశనుండే పేదలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు సాగానన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా సొంత డబ్బాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రభుత్వం నుండి కూడా నిధులు తీసుకువచ్చి పేద ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని లక్ష్యంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని తన సేవాభావాన్ని,మంచితనాన్ని గుర్తించి వినకుండా నియోజకవర్గ ప్రజలు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఎంతో ఆదరించారని తన ఆజన్మాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉన్నానని అన్నారు.తన శక్తి వంచన లేకుండా పల్నాడు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని, అందుకు అందరి సహాయ సహకారాలు ఆశీస్సులు ఉండాలని కోరారు. ఎప్పటికీ నా కుటుంబం సేవా కార్యక్రమాలను అందిస్తుందని, నా తనయుడు హరీష్ బాబు కూడా చెప్పడం జరిగిందని, ఇష్టం ఉంటే రాజకీయాల్లోకి రా లేదంటే మానుకో కానీ ప్రజలకు సేవలు అందించడం వారసత్వంగా తీసుకోవాలని తెలియజేశానన్నారు. అది మన కుటుంబ బాధ్యత అని నా కొడుకు తర్వాత నా మనవడు అలా నా వారసత్వం అంతా ప్రజలకు సేవ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాను చేస్తున్న ప్రజా సేవకు తన భార్య లీలావతి అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. వినుకొండలో శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని పదమూడు లక్షల కోట్లు అప్పుల్లో నెట్టవేసిందని,ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమన్నారు.నేడు సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం కష్టపడుతూ అధికారులతో పని చేయిస్తున్నారన్నారు. అరవింద బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రజలకు అంది స్తున్న సేవలు మరువలేని అన్నారు. పల్నాడు జిల్లాలో టిడిపి అభ్యున్నతికి జీవి కృషి ఎనలేనిదని కొనియాడారు.ఎన్నికలకు ముందు పలనాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు గెలిపిస్తానని చెప్పిన జీవి తన శక్తి వంచన లేకుండా కష్టపడి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారని తెలిపారు.నరసరావుపేట మాచర్ల నియోజకవర్గాల్లో టిడిపి గెలుపుకు జీవి ఆంజనేయులు అందించిన కృషి మరువలేనిదన్నారు. ఇరవై సంవత్స రాల తర్వాత నరసరావుపేటలో టిడిపి విజయకేతనం ఎగురవేసిం దని, ఎన్నో కష్టాలు పడ్డామని, తమ కష్టాల పట్ల జీవి ఆంజనేయులు అండగా నిలిచి ఆదుకున్నారని తెలిపారు. నరసరావుపేటలో అరవింద్ బాబును గెలిపిస్తానని చెప్పి నాకు సీటు ఇప్పించి జీవీ ఆంజనేయులు గెలిపించాలని డాక్టర్ అరవింద బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు,టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ సింహాద్రి యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్,టిడిపి నాయకులు గంగినేని ఆంజనేయులు, పెమ్మసాని నాగేశ్వర రావు, రాపర్ల జగ్గారావు,పివి సురేష్ బాబు, ముత్తినేని ఏడుకొండలు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, టిడిపి ముఖ్య నాయకులు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వంపై ప్రతి నాయకుడు దృష్టిసారించండి

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అద్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు జులై 18 తారీకు నుండి 28 వరకు నాలుగు విడత క్రియాశిల సభ్యత్వం కార్యక్రమం జరగనున్నది. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి హస్నానాబాద్గ్రామంలో పార్టీ నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియెజక వర్గ సమన్వయ కర్త యర్రంశెట్టి రామకృష్ణ, క్రోసూరు మండల అధ్యక్షులు కడియం శివనాగేశ్వరరావు, మరియు %చీతీఱ% సూదా సాంబశివరావు, మరియు హస్నానాబాద్ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీరాంశెట్టి వెంకటరావు, మరియు జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు,అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జనసేన పార్టీ అభివృద్ధికి, సభ్యత్వల పెంపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



# జన చైతన్యమే జనసేన ఆశయం

- పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలి
- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట, మేజర్న్యూస్ :** జనచైతన్యమే జనసేన ఆశయమని , జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మహాయజ్ఞంలా కొనసాగనుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జనిసిన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు పవన్కళ్యాణ్ అదేశించారని వెల్లడించారు. జనసిన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర కూడా పార్టీ నాయకులు, శ్రేణులకు ఇందుకు సంబంధించి విధివిధానాలను ప్రకటించారని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల సాదనకు సైనికునిలా కార్యకర్తలు పనిచేయాలని బాలాజి పిలుపునిచ్చారు. దగా పడ్డ పేదల పక్షాన నిలిచి వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీని ప్రజలు ఆదరించారని, ఆపూర్వవిజయం అందించారని వెల్లడించారు. అట్టడుగు అభాగ్యులైన ప్రజలకు కల్లబొల్లి కథలు చెప్పి మోసగించే నేతలకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువెళ్లాలని, పార్టీ సభ్యత్వం రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ జరగాలని అధినేతలు సూచించారని వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలతో పాటు సగటు మనుషులను పార్టీకి దగ్గర చేయడానికి ఈ సభ్యత్వ నమోదు దోహదపడుతుందన్నారు. జనసేన పార్టీని బలంగా ముందుకు తీసుకువెళ్లేందుకు, అత్యధిక సంఖ్యలో సభ్వత్వాలు చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 18 నుంచి 28 వరకు జరిగే జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు మహా యజ్ఞంగా కొనసాగటానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

# భారతదేశానికి కమ్యూనిజమే శ్రీరామరక్ష



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య 49 వ వర్ధంతి సభను పట్టణంలోని శివయ్య భవన్లో ఆదివారం సిపిఐ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.సభకు సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.సభలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మానములో ఒకరు మార్క్సిస్టు తత్వ శాస్త్రాన్ని బోధించి అనేకమంది యువకులను కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దిన యోధుడు కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య అని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో వినుకొండ నియోజకవర్గం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా రెండుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికై ప్రజల మన్ననలు పొందార న్నారు.ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన మార్పులు వచ్చాయని ఎన్నికల ప్రహసనం అంతా ధనప్రవాహం అయిపోయిందని సామాన్యులు పేదవాళ్లు నిజమైన ప్రజా సేవకులు ఈ ఎన్నికలలో పోటీ చేసి గెలిచే పరిస్థితులు లేవని ఆయన అన్నారు.ఎన్నికల వ్యవస్థలో పూర్తిగా మార్పులు చేయాలని దామాషా పద్ధతిలో ఎన్నికలు వస్తే తప్ప పేదలు సామాన్యులు కష్టజీవులు ప్రజల కోసం పోరాడే పార్టీలు ఎన్నికలలో విజయం సాధించడం కష్టతరం అయిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్ర ప్రదేశ్లో గెలిచిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని,గత ప్రభుత్వ విధానాలు అవలంబిస్తే ప్రజలు తిరస్కరిస్తారని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు చేస్తారని,కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకొని వచ్చుటలో, రాష్ట్రానికి ఏకైక భారీ ఉక్కు పరిశ్రమ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ కాకుండా కాపాడుతారని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రజాభీష్టం మేరకు రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాలకు చరమగీతం పాడి ప్రజాస్వామ్యాన్ని పాదుకొల్పాలని రాజ్యాంగాన్ని రక్షించాలని రాష్ట్రంలో ప్రజా రంజక పాలన చేయాలని ఆయన కోరారు.భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నికలలో గెలిచిన గెలవకపోయినా ప్రజల కోసం కార్మికులు కష్టజీవులు పేద బడుగు బలహీనవర్గాలు రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన తెలిపారు.అమరజీవి కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య ఈ పట్టణంలో సర్పంచి పదవి నుండి శాసనసభ్యునిగా ఎన్నికై అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో మతసామరస్యాన్ని కాపాడుటలో ముందుండే వారని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హెూదా విభజన హామీల అమలుకు కృషి చేయాలని,విశాఖ రైల్వే జోన్,కడప స్టీల్ ఫ్యాక్టరీ,విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఉపసంహరణ పై నిలదీయాలని అందుకు రాష్ట్రంలోని పార్టీలు అన్నిటిని కలిపి ఢిల్లీ వెళ్లి కేంద్రం తో మాట్లాడాలని అందుకు కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పూర్తిగా సహకరిస్తుందని ఆయన అన్నారు.పల్నాడు జిల్లా లోని అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినుకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి త్రాగునీటి సమస్యలను అన్నిటినీ పరిష్కరించుటకు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చి ఆ సమస్యలు పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు.మనదేశంలో సమ సమాజ నిర్మాణం కోసం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య ఆశయాల సాధన కోసం ఈ ప్రాంత ప్రజలందరూ కూడా సిపిఐ తో సహకరించి కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి తోడ్పడాలని ఆయన కోరారు.సభలో ముందుగా కామ్రేడ్ శివయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానే నివాళులు అర్పించారు.ఈ వర్ధంతి సభలో సిపిఐ నాయకులు మాజీ వైస్ చైర్మన్ కామ్రేడ్ సంద్రపాటి సైదా,రైతు సంఘం నాయకులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సత్యనారాయణపురంలో జీవి జన్మదిన వేడుకలు





**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండ్రముట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల సత్యనారాయణ పురం గ్రామం నందు ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలను గ్రామస్తులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు నాయకులు ఉత్సాహంగా పాల్గొని కేకు కటింగు చేసి, పులిహెూర పంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముండు రామకిట్టయ్య పాల్గొని మాట్లాడుతూ కొత్తగా పార్టీలోకి వచ్చిన మండలంలోని అందరికన్నా దీటుగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బైలడుగు రామయ్య,గడుపూడి వేణు, లెక్కల వెంకట్రామిరెడ్డి, సూర అడివయ్యా, కొండారెడ్డి, చిట్టే నాగేషు, సూర చిన్న నరసింహారెడ్డి, బోగిరెడ్డి తిరుపతి రెడ్డి, లెక్కల వెంకట్రామిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో వ్యాపారవర్గాలకు స్వేచ్ఛా వాతావరణం : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** అయిదేళ్ల అరాచక వైకాపా పాలన పోయి ప్రజాప్రభుత్వం ఏర్పడడంతో రాష్టవ్యాప్తంగా వ్యాపార వర్గాలు స్వేచ్ఛగా వర్తక, వాణిజ్యాలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు మాజీమంంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి. పై నుంచి కింది స్థాయి నేతల వరకు కప్పాలు కట్టి కట్టీ అలసిపోయిన వ్యాపారులు ఇప్పుడు ఎలాంటి భయాలు లేకుండా వ్యాపారాలు చేసుకుం టున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రంలోసానుకూల వాతావరణం, పెట్టుబడుల ఆకర్షణకు వాళ్లే రాయబారులుగా ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు. గల్లీల్లోని చిల్లరవ్యాపారుల నుంచి పెద్దపెద్ద వ్యాపారవేత్తల వరకు తమకు స్వేచ్ఛలభించిందని, దాడులు, అవమానాలు లేకుండా గౌరవప్రద ంగా వారి పనులు వారు చేసుకోగలుగుతున్నట్లు చెబుతున్నారన్నారు. ఆదివారం చిలకలూరిపేట శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కల్యాణ మండపం నూతన కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఆరవపల్లి సురేష్ కుమార్, కార్యదర్శి చేవూరు కృష్ణమూర్తి, కోశాధికారి రాజీవ్, సభ్యులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎంపికైన వారందరిని ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానే ఆర్యవైశు ్యలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్న ప్రత్తిపాటి కష్టపడి పనిచేసి వారి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఆర్యవైశ్యులకు సమాజహితం కోసం పాటుపడతారనే పేరుందని, దానిని మరింత పెంచుకునేలా వారు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని పేదలు, ఆపదలోఉన్న వారి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించే ఆర్యవైశ్యులకు తన సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. స్థానికంగా ఆర్యవైశ్యులకు అన్ని విధాలా అండగా ఉంటానని, అందరి సహకారంతో ఆర్యవైశ్య కల్యాణ మండపాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి మంత్రివర్గ సభ్యులంతా సానుకూల దృక్పథంతో ప్రజాశ్రేయస్సుకోసం ఆలో చించే వారు కావడం వల్ల ఎవ్వరూ, ఏ విషయంలోభయపడాల్సిన పని లేదన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. స్థానికంగా ఎవరైనా ఇబ్బందిపెట్టాలని చూసినా తానున్నానే భరోసా ఉండాలన్నారు.

## జీవీ పుట్టినరోజు సందర్బంగా వృద్ధాశ్రమంలో అన్నదానం..



**వినుకొండ, మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు జీవి ఆంజనేయులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన సద్దాం టీ స్టాల్ యజమాని షేక్ సద్దాం తన అభిమానాన్ని చాటుకున్నారు.స్థానిక వెల్లెటూరు రోడ్డులో గల గుమ్మడి వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.తన కుటుంబ సభ్యులతో పాటు ఆశ్రమానికి విచ్చేసి వృద్ధులకు ఆప్యాయంగా భోజనాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా సద్దాం మాట్లాడుతూ నా అభిమాన నాయకుడు,వినుకొండ ముద్దుబిడ్డ జీవి ఆంజనేయులు ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలగాలని త్వరలో వారు మంత్రి పదవి పొందాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి వెంకటేశ్వర్లు సద్దాం ను అభినందించారు. ఒక చిన్న టీ స్టాల్తో జీవనాన్ని కొనసాగించే సద్దాం సేవా దృక్పథం గల వ్యక్తి అని నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో సద్దాం కుటుంబ సభ్యులతో పాటు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ బ్రోచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చదలవాడ



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నరసరావుపేట పట్టణంలోని శుభమ్ ఫంక్షన్ హాల్కు చెందిన ఆర్ ఆర్ ఆర్ వెంచర్ బ్రోచర్ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం కొనుగోలు దారులకు గిఫ్ట్ హంపేర్స్ పంపిణీ చేశారు. వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదిగిన శుభమ్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ప్రజల అభిమానాన్ని చురగొన్నందునే ఈ స్థాయిలో విజయవంతం అయ్యారని కొనియాడారు. భవిష్యత్తులో మరింతగా వ్యాపారాన్ని విస్తరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.భవన నిర్మాణ రంగ బలోపేతానికి తోడుగా ఉంటాం

## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి పాలాభిషేకం

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



భవన నిర్మాణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా తీసుకున్న ఉచిత ఇసుక నిర్ణయం వ ా ర్షి ని య ం వ ం ని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలోని గడియార స్తంభం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గతంలో ట్రాక్టర్ 5000 నుంచి 10000 ఉండేదని ప్రస్తుతం 1500 కి అందుబాటులో ఉందని తెలిపారు.జగన్ రెడ్డి పాలనలో ప్రజలు ఏమైపోయినా, కూలీలు కార్మికులు ఎలా పోయినా తమ జేబులు నిండడమే ముఖ్యం అనేలా వ్యవహరించారన్నారు.ప్రజల జేబులు కొల్లగొట్టి జగన్ రెడ్డి వేల కోట్ల దండుకున్నాడు. ఇసుకను బంగారంలా మార్చాడు.కానీ మా కూటమి ప్రభుత్వానికి ప్రజా సమస్యలు నిర్మాణంగ బలోపేతమే ముఖ్యమన్నారు.అందుకే ఇసుకను ఉచితంగా అందించాలి భవన నిర్మాణ రంగాన్ని బలోపేతం చేయాలని కంకణం కట్టుకున్నాం. కార్యక్రమంలో వేముల పాండు రంగారావు, వేముల సత్యనారాయణ, వేముల వెంకట్రావు, వల్లెపు నాగేశ్వరరావు, మడక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : డాక్టర్ చదలవాడ

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నరసరావుపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మరణించిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల కుటుంబాలను ఎమ్మెల్యే అరవిందబాబు పరామర్శించారు. వడ్లమూడివారిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన రాపూరి ఆంజనేయులు కరెంటు షాక్ కారణంగా మరణించగా వారి కుటుంబాన్ని పరామ ర్శించి ఆర్థికసాయం అందించారు. అదే గ్రామానికి చెందిన కృష్ణయ్య భౌతిక కాయాన్న సందర్శించి నివాళులర్పించారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటు ందని, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## మంత్రిని కలసిన మైనర్ బాబు



**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలిలోని స్థానిక జనసేన కార్యాలయంలో పౌర సరఫరాల మంత్రి,జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని తెదేపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మైనర్ బాబు ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు.జిల్లాలో కూటమి గెలుపుకు మైనర్ బాబు కృషి అభినందనీయమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పేరుపోగు ఎలీషా,ఏపూరి సురేష్,సత్యం తదితరులు ఉన్నారు.

## గాజులతో కనువిందు చేస్తున్న శ్రీ మహంకాళి అమ్మవారు.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో వెలసిన శ్రీ మహంకాళి అమ్మవారు ఆదివారం గాజుల అలంకరణలతో భక్తులకు. దర్శనమిచ్చారు. ఆషాడ మాసం సందర్భంగా మొదటి ఆదివారం. శ్రీ మహంకాళి అమ్మవారిని నిమ్మకాయల తో అలంకరించ గా రెండవ ఆదివారం నాడు శ్రీ మహంకాళి అమ్మవారిని గాజులతో ఆలయ పూజారులు అలంకరణ చేయగా భక్తులకు కనువిందు చేశారు. సుధూరప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు ప్రజలు మహిళలు శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో దుగ్గిరాల చిన్న వెంకటరెడ్డి ,ట్రస్ట్ దే వభక్తిని రంగ ప్రసాదుల ఆధ్వర్యంలో ఆలయ పూజారులు తారకనాథ్ ,సుబ్రమణ్య శర్మ మణిశర్మ ,ప్రదీప్ శర్మలు పూజలు నిర్వహించగా భక్తులు మహిళలు దర్శించుకుని కానుకలు చెల్లించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు .వర్షం జోరున కురుస్తున్నప్పటికీ మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శనం చేసుకోవడం విశేషం.

## కార్మెల్ మాత తిరునాళ్ళకు భారీ ఏర్పాట్లు.. ఫాదర్ మర్రెడ్డి



**ఫిరంగిపురం మేజర్ న్యూస్:** ఈనెల 14,15,16 తేదీలలో గుంటూరు జిల్లా ఫిరంగిపురం లో వేంచేసిన కార్మెల్ మాత కొండపై తిరునాళ్ళను పురస్కరించుకుని భక్తులకు కావలసిన వసతి సౌకర్యాలు కలుగజేసినట్టు ఫాదర్ ఫాతిమా మర్రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా 15,16 తేదీలలో అనగా సోమ, మంగళవారాలు విచ్చేసే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఫాదర్ మర్రిరెడ్డి తెలియజేశారు.కొండమీద భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.బాల యేసు దేవాలయానికి సంబంధించిన గుడి పెద్దల ఆధ్వర్యంలో భక్తుల సహాయం కోసం వాలంటీర్స్ నియమించినట్లు ఫాతిమామ రెడ్డి తెలిపారు.


సూర్య విలేకరులు కావలెను..

**ఉత్సాహవంతులైన యువతకు "నేటిదినపత్రిక సూర్య" ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.**

కావాల్సిన సెంటర్లు..

**మాచెర్ల నియోజక వర్గం:** మాచర్ల RC ఇంఛార్జి,వెల్దుర్తి,దుర్గి, విజయపురిసౌత్.
**గురజాల నియోజకవర్గం:** పిడుగురాళ్ల RC, గురజాల, దాచేపల్లి, మాచవరం
**వినుకొండ నియోజక వర్గం:** వినుకొండ టౌన్, ఈపూరు, బొల్లాపల్లి.
**సత్తెనపల్లి నియోజకవర్గం:** సత్తెనపల్లిటౌన్, రాజుపాలెం, నేకరికళ్లు, ముప్పాళ్ళ.
**పెదకూరపాడు నియోజక వర్గం:** పెదకూరపాడు, అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట.
**నరసరావుపేట నియోజకవర్గం:** నరసరావుపేట RC, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్,రొంపిచర్ల.

**ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి.. 9394423456**


## గంగానమ్మ తల్లి ఆలయంలో మంత్రి లోకేష్ దంపతుల పూజలు





**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లిలోని గంగానమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పాల్గొన్నారు. లోకేష్, బ్రాహ్మణిలకు ఆలయ కమిటీ పెద్దలు ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి లోకేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుతూ ప్రతిఏటా ఆషాడమాసంలో గంగానమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. తాడేపల్లికి చెందిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి నేతృత్వంలో ఇటీవల ఆలయాన్ని పునఃనిర్మాణాన్ని చేపట్టారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేసిన సీనియర్ నేత దొంతి రెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబదయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, టిడిపి తాడేపల్లి టౌన్ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టిడిపి, జనసేన, బీజేపి నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళగిరి ఎయిమ్స్ వద్ద అంబులెన్స్ స్టాండ్

### అంబులెన్స్‌ను ప్రారంభించిన, మాజీ కార్పొరేటర్, విజయవాడ నగర సిపిఐ కార్యదర్శి కోటేశ్వరరావు



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి నగరంలోని ఎయిమ్స్ వద్ద నూతనంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్ స్టాండ్ ను, మాజీ కార్పొరేటర్, సిపిఐ విజయవాడ నగర్ కార్యదర్శి జి కోటేశ్వరావు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. అనంతరం ఆటో, అంబులెన్స్ స్టాండ్ వద్దగల ఏఐటీయూసీ జెండాను జి కోటేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ విజయవాడ సిపిఐ నగర కార్యదర్శి, జి కోటేశ్వరరావు, మాట్లాడుతూరాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఎయిమ్స్ మన ప్రాంతానికి రావడం జరిగింది ఇంకా పూర్తిగా అన్ని విభాగాలు రావలసినటువంటి అవసరం కూడా ఉన్నది కాబట్టి ఈ తరుణంలో ఇక్కడ అంబులెన్స్ డ్రైవర్స్ ఏఐటీయూసీ యూనియన్ ఏర్పాటు చేసుకుని ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం అటువంటి మీరందరికి కూడా కమ్యూనిస్టు పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్త, రాబోతున్నటు వంటి కాలంలో వాస్తవాన్ని మనం చూసినట్లయితే ఇది వృత్తి కాదు వృత్తి తో పాటు సేవా దృక్పథం కూడా ఎందుకని అంటే రోగులు శతకాత్రులు చనిపోయినటువంటి వారు ఉంటారు. వారందరినీ కూడా గమ్యస్థానానికి తీసుకుని వెళ్లడమే కాకుండా, గమ్యస్థానాల నుంచి హాస్పటల్ కూడా తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. కాబట్టి మనం చూస్తే చనిపోయినటువంటి వారిని ముట్టుకోవడానికి అయితే కూడా కొంతమంది కుటుంబ సభ్యులు వెనకడుగు వేసేటువంటి పరిస్థితులలో ఇటువంటి అంబులెన్స్ ద్వారా సేవ అందించడం అనేది ప్రప్రథమంగా హాస్పిటల్ కి వచ్చిన తర్వాత సేవ అందించడం కంటే ముందుగా హాస్పిటల్ కి తీసుకువచ్చేటప్పుడే మరి రోగులకి శతకాత్రులు ఎవరైతే ఉంటారో వారికి సేవను అందించే అటువంటి భాగ్యం అంబులెన్స్ నిర్వహించినటువంటి డ్రైవర్స్ కి ఉన్నది కాబట్టి విధి నిర్వహణలో ఏఐటియుసి గా మనందరం కూడా అందరికీ అందుబాటులో ఉండేటట్టు న్యాయబద్ధంగా సర్వీసెస్ ఓరియంటేషన్ తో పాటు ప్రజలకు సేవ చేస్తున్నాం సేవతో పాటు మనం మన జీవనోపాధిని మనం నిలబెట్టుకుని మన కుటుంబాలను కాపాడుకుంటున్నాం మన జీవనోపాధిని చేసుకోవాలి కాబట్టి వ్యాపార దృక్పథం కాకుండా మంచిగా ఏఐటీయూసీ అంబులెన్స్ స్టాండ్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని జి కోటేశ్వరరావు కోరారు. లిఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ అంబులెన్స్ డ్రైవర్స్, స్టాండ్ కు మంచి పేరు తీసుకురావాలని పేషంట్లను, డెడ్ బాడీలను, తీసుకెళ్లేటప్పుడు,జాగ్రత్త వహించి తీసుకెళ్లాలని పేషంట్ల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకొని ఏఐటియుసి అంబులెన్స్ స్టాండ్ పేరు నిలబెట్టాలని ఎయిమ్స్ అంబులెన్స్ స్టాండ్ డ్రైవర్స్ ను కోరారు.అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం ఎయిమ్స్ హాస్పటల్ డిజిపి ఆఫీసు రోడ్ లో అంబులెన్స్ స్టాండ్‌ను పుప్పాల సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఎయిమ్స్ ఆటో స్టాండ్, ఏఐటియుసి అంబులెన్స్ స్టాండ్ కార్మికులు డి చంద్రశేఖర్, కే రవికుమార్, డేవిడ్, సుమన్, రాజ్, పాల్గొన్నారు. అనంతరం ఎయిమ్స్ హాస్పిటల్ అంబులెన్స్ స్టాండ్ గౌరవాధ్యక్షులుగా అన్నవరపు ప్రభాకర్, అధ్యక్ష, కార్యదర్శులుగా,జెడ్ సుధీర్, విజయ్ కుమార్, సహాయ అధ్యక్షులుగా, కే దుర్గాప్రసాద్, కే ఆశీర్వాదం, కోశాధికారిగా జి లక్ష్మారెడ్డిని ఎన్నుకున్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

### అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై వెంకట్ హెచ్చరిక

**మంగళగిరి మేజర్ న్యూస్:** అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై వెంకట్ హెచ్చరించారు .ఆదివారం ఆయన రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మండల పరిధిలోని రౌడీషీటర్లు సత్ప్రవర్తన తో ఉండాలని ఎలాంటి గొడవలకు పాల్పడకుండా ఉండాలని, ఎవరైనా రౌడీ షీటర్ ఎలాంటి గొడవలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనిన యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఉద్యోగుల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

**అన్నివేళలా అందుబాటులో ఉంటాం**

**ఎన్జీవో నేత ఎండీ ఇక్బాల్ సేవలు స్ఫూర్తి దాయకం**

**ఏపీ ఎన్జీవో సంఘం పోరాటాలు ప్రశంసనీయం**

**ఎండి ఇక్బాల్ పదవీ విరమణ కార్యక్రమంలో సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**






**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** గత ఐదు ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులు అనుభవించిన మానసిక వేదనకు ముగింపు పలికిన వర్గాలలో ప్రభుత్వ ఉద్యోగులదే కీలక పాత్రని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఏపీ ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు పదవీ బాధ్యతలు నిర్వహించిన వ్యవసాయ శాఖ సూపరిండెంట్‌గా రిటైర్మెంట్ తీసుకున్న ఎం. డి. ఇక్బాల్ పదవి విరమణ కార్యక్రమం జిల్లా సంఘ నేత ఎ.విద్యా సాగర్ ఆద్వర్యం లో ఆదివారం నగరంలోని శేషసాయి కళ్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో సానుకూలంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో అమూల్యమైన సేవలందిస్తున్న ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పాలన ఉందని గుర్తు చేశారు. సమస్యలు ఏర్పడినప్పుడు ఎన్నో ప్రభుత్వాలతో ఏపీ ఎన్జీవో సంఘం నిర్వహించిన ఉద్యమాలు ప్రశంసనీయమన్నారు. అతి త్వరలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘ నేతలతో సమావేశం నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించిన ఎండి ఇక్బాల్ చాలా కార్య దక్షత కలిగిన నాయకుడన్నారు. గత రెండు దశాబ్దాలుగా తనకు పరిచయం ఉన్న వ్యక్తిగా ఆయన వ్యవహార శైలి, సామరస్య పూర్వక వాతావరణంలో ప్రభుత్వం ఉన్నతాధికారులతో చర్చలు జరపడంలో ఎంతో పరిణతి కనబరిచేవారన్నారు. ఉద్యోగ సంఘ నాయకుడిగా ఆయన సంపూర్ణంగా విజయవంతం అయ్యార న్నారు. ఒక మంచి నాయకుడికి కావలసిన అన్ని లక్షణాలు ఉన్న ఇక్బాల్ వంటి నాయకులను మనం భవిష్యత్తులో చూడలేమన్నారు. మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు కోరుతున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో ఉద్యోగులకు శుభవార్త చెప్తారన్నారు. ఐదేళ్ల పీడకలను మరిచిపోయి సంక్షేమం, అభివృద్ధి సమాన స్థాయిలో నిర్వహించేందుకు ఉద్యోగులు సిద్ధం కావాలన్నారు. ఉద్యోగుల హితం కోరుకునే తమ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక అనుబంధం కోరుకుంటోంద న్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని, ఆశలను నెరవేరేలా చంద్రబాబు నాయుడు పాలన ఉంటుందన్నారు. ఏపీ ఎన్జీవో సంఘం మాజీ నాయకులు, శాసనమండలి మాజీ సభ్యులు పరుకూరి అశోక్ బాబు మాట్లాడుతూ ఒక మాజీ ఉద్యోగ నాయకుడిగా ఉద్యోగుల సమస్యలు తనకు తెలిసినంతగా మరెవ్వరికి తెలియదన్నారు. ఉద్యోగులకు హక్కుగా రావలసిన ప్రతి ప్రయోజనాన్ని అందజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులతో ఇప్పటికే సమీక్షించారన్నారు. ఆర్థిక పరిస్థితులు సరిదిద్దేంత వరకు ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. గత ప్రభుత్వంలో కోల్పోయిన ప్రతి హక్కును ఉద్యోగులు తిరిగి పొందేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నారనే దానితో సంబంధం లేకుండా ఏపీ ఎన్జీవో సంఘం నిర్వహించిన ఎన్నో పోరాటాలలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా భావిస్తున్నానన్నారు.

ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎం.డి.ఇక్బాల్‌తో కలిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రెండున్నర దశాబ్దాలకు పైగా వివిధ పోరాటాలలో కలిసి పనిచేయటం తన జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా ఉంటుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎన్జీవో సంఘ నేతలుగా తాము ఉద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా పనిచేశామన్నారు. ఇక్బాల్ వంటి చిత్తశుద్ధి కలిగిన నాయకులను భవిష్యత్తు తరాలు స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులు ఇక్బాల్ దంపతులను ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ మాజీ అధ్యక్షులు ప్రస్తుత శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, ఏపీఎన్జీవో రాష్ట్ర సంఘ సహాధ్యక్షుడు దస్తగిరి రెడ్డి, ఎన్జీవో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వి. రమణ, షరీఫ్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, ఒంగోలు జిల్లా అధ్యక్షుడు శరత్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పెంచలరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ ఎ. సాంబశివరావు, 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కదిరి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శోభన్ బాబు, రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్లు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఘుబాబు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంసీదాస్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జానీ బాష, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి రమేష్, గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్నెంట్ వెంకటేష్, డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర సంఘ అధ్యక్షులు డి శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుందరయ్య, పిఎఓ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరినాథ్ బాబు తదితరులతో సహా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెందిన శాశ్వత ఉద్యోగులు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రిటిష్ పాలకులు సైతం ప్రాధాన్యతనిచ్చిన ఇరిగేషన్ రంగాన్ని

# వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**






**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ వారు సైతం ప్రాధాన్యత ఇచ్చిన ఇరిగేషన్ రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం మోపిదేవి వార్పు వద్దకు కేఈబీ ప్రధాన పంట కాలువ ద్వారా వచ్చిన పట్టిసీమ నీటిని పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు విడుదల చేసే కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పట్టిసీమ నీటికి ప్రత్యేక పూజలు చేసి దివిసీమకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టిసీమ నీటితో కృష్ణాడెల్టాకు సాగు, తాగునీరు అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం పట్టిసీమను నిర్లక్ష్యం చేసిందని, జగన్ పట్టిసీమను వట్టిసీమ అన్నారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇరిగేషన్ రంగాన్ని నిర్లక్ష్యం చేయటంతో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని ఖాళీగా ఉన్నాయన్నారు. వైసీపీ పాలకులు పులిగడ్డ ఆక్విడెక్టును, లాకుల గేట్లను కూడా పట్టించుకోలేదన్నారు. కనీసం మెయింటెనేన్స్ పనులు కూడా చేయని వైసీపీ నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ లాకులు సక్రమంగా పని చేయట్లేదన్నారు. ఈ పరిస్థితిలో అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబు పట్టిసీమను పునరుద్ధరించి కృష్ణాడెల్టాకు గోదావరి జలాలు అందించి డెల్టా రక్షకుడిగా నిలిచారన్నారు. కృష్ణా డెల్టాలో చిట్టచివరి ప్రాంతమైన అవనిగడ్డ నియోజకవర్గానికి చేరిన పట్టిసీమ నీటితో ముందుగా గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపి, అనంతరం వ్యవసాయానికి అందిస్తామన్నారు. అదృష్టవశాత్తూ వర్షాలు కూడా ప్రారంభం కావటం ఆనంద దాయకమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలోనూ చంద్రబాబు ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

కానీ గత వైసీపీ ప్రభుత్వ పాలన ముగిసే సమయానికి ఇరిగేషన్ శాఖ దగ్గర చిల్లిగవ్వ కూడా లేని దుస్థితి వచ్చిందన్నారు. గత ఐదేళ్లలో ఒక్క ఔట్ ఫాల్ స్లూయిజ్ కూడా నిర్మించక పోవటంతో కోడూరు, నాగాయలంక మండలాల్లో నాలుగు వేల ఎకరాలు సాగుకు నోచుకోలేదన్నారు. గత పాలకుల వైఫల్యంతో నష్టపోయిన రైతులు ఆత్మహత్య చేసుకున్న దుస్థితి ఎదురైందన్నారు. ఈ నేపథ్యంలో తమపై గురుతర బాధ్యత పడిందన్నారు. ఈ నియోజకవర్గంలో వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిన డ్రైనేజీలు, పంటకాలువలు సక్రమంగా పని చేసేలా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టినట్లు తెలిపారు. కాలువల లాకుల అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయించి వచ్చే ఏడాదికి పటిష్టమైన ఇరిగేషన్ వ్యవస్థ ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. తొలుత సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




## నేటి నుంచి నగరంలో సూత్ర ఎగ్జిబిషన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఫ్యాషన్ ప్రియుల ఎగ్జిబిషన్ సూత్రా నగరంలో సోమ, మంగళవారాలలో ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించనున్నట్టు సూత్ర ప్రతినిధి ఉమేష్ తెలిపారు. ఈసారి సూత్రా రాఖీ తేజ్ కొరకు దేశం నలుమూలల నుండి విశిష్టమైన డిజైనర్స్ ను విజయవాడ తీసుకు వస్తుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ జూలై 15 నుండి జూలై 16 వ తేదీ వరకు రెండు రోజుల పాటు నగరంలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు. సూత్రా ఎగ్జిబిషన్‌లో వేలాది రకాల దుస్తులు, ఆభరణాలు, సౌందర్య సాధనాలు, గృహ అలంకరణ సామగ్రి, గిఫ్ట్ వస్తువులు, ఉపకరణాలు మొదలనవి ప్రదర్శిస్తామన్నారు. రాబోయే రాఖీ, తీజ్ సీజన్ కోసం ప్రత్యేక ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకు వచ్చామని, ఎగ్జిబిషన్ కి ప్రవేశం ఉచితమన్నారు. యూబీ ట్రెండ్జ్, తపస్వి డిజైనర్, లక్నోవి కుర్తీస్, ప్లాజో, కలర్స్ ఫ్యాట్, విమ దిలీప్, ధాత్రే డిజైనర్లు, ఎకోలక్స్ ల్యాబ్ గ్రోస్ డైమండ్ జ్యువెలరీ, ఆక్సికా జ్యువెల్స్, ఫైన్ బోటిక్, లక్ష్మి హోమ్ ఫ్యాబ్రిక్స్, షాజ్ కలెక్షన్, హెర్సాఖి ఆభరణాలు, పండోర ఆర్ట్ జ్యువెలరీ, కష్వీ చేనేత, మహిళల ఫ్యాషన్, టప్పర్వేర్ తదితర సంస్థలు పాల్గొంటాయి అన్నారు. ముంబాయి, ఢిల్లీ, కోల్‌కతా, నాగపూర్, రాయపూర్, బనారస్, ఉజ్జయిని, భోపాల్, గోవా, బెంగుళూరు మొదలైన నగరాల నుండి సేకరించిన లైఫ్ స్టయిల్ బ్రాండ్లు ఈ ప్రదర్శనలో అందిస్తున్నట్లు తెలిపారు.

# నిర్వహణ లోపం ఉంటే కఠిన చర్యలు తప్పవు







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా వర్షం నిరంతరాయంగా పడుతున్న సందర్భంగా నగరంలో వర్షం వల్ల రోడ్ల పైన నీటి నిల్వలు తీసుకున్న చర్యలు పరిశీలించడానికి నగరపాలకసంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ ఆదివారం తన పర్యటనలో భాగంగా సర్కిల్ 3 పరిధిలోని 16 డివిజన్ పోలీస్ కాలనీ రిటైనింగ్ వాల్ ఏరియా, సర్కిల్ 2 పరిధిలోని 33వ డివిజన్ సత్యనారాయణపురం, సర్కిల్ వన్ పరిధిలో ఉన్న నిజాంగేట్, ఓల్డ్ సిటీ ఏరియా, కృష్ణవేణి హోల్సేల్ క్లాత్ మార్కెట్ ఏరియా, పంజాసంటర్, వన్‌టౌన్, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా సర్కిల్ త్రీ పరిధిలోని 16వ డివిజన్ పోలీస్ కాలనీ రోడ్డు చివరన రిటైనింగ్ వాల్ సమీపంలో నిండి ఉన్న వర్షపు నీటి నిల్వలను తక్షణ మే పరిశుభ్రపరచడమే కాకుండా నీటి నిల్వ ఉండకుండా ఉండేందుకు చర్య లు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 33 వ డివిజన్ సత్యనారాయణపురం, ఆంధ్ర రత్న మున్సిపల్ పార్క్ ప్రాంతంలో పరిశుద్ధ నిర్వహణ సరిగ్గా లేకపోవడం గమనించి ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని మందలించి తక్షణమే శుభ్రపరచాలని ఆదేశాలు ఇచ్చారు. ఎప్పుడు వర్షం పడిన 33వ డివిజన్లో కుక్కల కారణాలు అధికారుల ద్వారా తెలుసుకోవడమే కాకుండా ఆ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. సర్కిల్1 పరిధిలో ఉన్న ప్రాంతాలన్నిటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్లపైన నిల్వ ఉన్న వర్షపు నీరు ఔట్ ఫాల్ డ్రైనలలో ఎటువంటి ఆటంకం లేకుండా వెళ్లిపోయేటట్టు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. తను పర్యటించిన ప్రాంతాలలో పలుచోట్ల డంపర్ బీన్‌లో గల వ్యర్థాలను తీయకపోవటం గమనించి అసిస్టెంట్ మెడికల్ హెల్త్‌ఆఫీసర్లను తమ తమ ఫీల్డ్ స్టాఫ్‌కు వెంటనే ఆదేశాలిచ్చి ఎక్కడ వ్యర్థాలు లేకుండా, వ్యర్థల సేకరణ ఖచ్చితంగా జరిగేటట్టు పర్యవేక్షించాలని ఆదేశాలిచ్చారు. మరోవైపు పారిశుద్ధ నిర్వహణ కూడా పక్కగా జరగాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇ వ్వటమే కాకుండా విధుల్లోని అలసత్వం నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.





## జనసేనలో క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి : రాయపూడి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమాతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని కోరారు.సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నెంబర్, నామిని పేరు, నామిని ఆధార్ కార్డుతో పాటు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు జనసేన పార్టీలో సభ్యులుగా చేరేందుకు ముందుకురావాలని, జనసేన వీర సైనికులు వీర మహిళలు ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని రాయపూడి కోరారు.

## వైభవంగా సూర్య భగవానుని శాంతి కళ్యాణం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో కొలువై ఉన్న సూర్య భగవానుని శాంతి కళ్యాణము ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. పాకలపాటి రాము బ్రహ్మత్వములో ఆలయ వ్యవ స్థాపక ధర్మ కర్తలు. తుంగల వీరవసంతరావు -ఇందిరాదేవి దంపతులు స్వామివారికి శాంతి కల్యాణం జరిపించారు. అనంతరము ప్రభగిరి మధు కుమారుడు వేంకట శివ నాగరాజు ద్రవ్య సహాయముతో అన్న ప్రసాద వితరణ చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ఏపీ, తెలంగాణలతో కలిసి పనిచేస్తాం






**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇరు తెలుగు రాష్ట్రాలతో కలిసి పని చేస్తామని అసోచామ్ ఏపీ తెలంగాణ చైర్మన్ కటా రవికుమార్ రెడ్డి అన్నారు. అసోచామ్ మొదటి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని హైదరాబాద్ నోవాటెల్లో నిర్వహించారు. అసోచామ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్, ఏక్సిస్ ఎనర్జీ గ్రూప్ సీఎండీ కటారు రవికుమార్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో సహకరించడానికి ఛాంబర్ యొక్క నిబద్ధతను రవికుమార్ రెడ్డి నొక్కి చెప్పారు. సుస్థిరత, సాధికారత, వ్యవస్థాపకత, డిజిటలైజేషన్ వంటి కీలక రంగాలను గుర్తించి పరిష్కరించేందుకు అసోచామ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఈ రాష్ట్రాలలో కలుపుకొని, స్థిరమైన సామాజిక, ఆర్థిక వృద్ధిని నడపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఏపీలో ఇటీవలి ఎన్నికలలో విజయం సాధించిన నారా చంద్రబాబు నాయుడును ఆయన అభినందించారు. ఈ సమావేశంలో శ్రీధర్ పిన్నపురెడ్డి, బన్సిధర్ బండి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎంపీ బాలశౌరి ఆర్థిక సాయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి బాధితుని భార్య గీత వాకలమ్మకు ఒక లక్ష 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. పోతేపల్లి పంచాయతీకి చెందిన పుప్పాల గణేష్ ట్రాక్టర్ యాక్సిడెంట్‌లో మృతి చెందిన విషయం విధితమే. బాధిత కుటుంబానికి మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మృతుని భార్య గీత వాకలమ్మకు లక్షయాభై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పోతే పల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పుప్పాల గణేష్ యాక్సిడెంట్ లో మృతిచెందారు. మృతినికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంటు సభ్యులు బాలశౌరి, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకుంటామని గతంలో వాగ్దానం చేశారు. ఆమేరకు ఆదివారం బండి రామకృష్ణ నివాస గృహంలో బాధితుని భార్యకు రూ.1,50,000లు చెక్కును అందజేశారు. పార్లమెంట్ సభ్యులు బాలశౌరి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భర్తను కోల్పోయి ఇద్దరు చిన్న పిల్లలతో ఉన్న గీత వాకలమ్మ కు ఉపాధి మార్గం చూపెడతామని పోతేపల్లి జనసైనికులు అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, పోతేపల్లి జనసైనికులు పాల్గొన్నారు.

# మచిలీపట్నానికి మహర్దశ రాబోతుంది

## ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి






**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జవ్వారుపేట పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఒకవైపున జోరుగా వర్షం కురుస్తున్న మరోవైపు అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అద్భుతంగా ముందుకు సాగుతూ ఉందన్నారు. మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 58 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. అలాగే బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ 60 నుంచి 70 వేల కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరుగుతుందని ఇందుకోసం బిపిసిఎల్ ప్రతినిధులు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సుముఖతను వ్యక్తం చేశారన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి కేంద్రం నుండి పథకాలు, నిధులు తీసుకురావడానికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాబోయే 2, 3 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పనకు, పరిశ్రమలు నెలకొల్పుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటిసారి పింఛన్ ను 3000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచి పింఛన్దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నూరు శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు 15,000 రూపాయలు, మిగిలిన దివ్యాంగులకు 3 వేల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. అలాగే అత్యవసరంగా నిర్మాణ రంగానికి సంబంధించి పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఉపయోగపడే విధంగా ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం జరిగిందని, ఆ ప్రకారం కేవలం రవాణా, లోడింగ్ చార్జీలు కట్టుకుంటే ఉచితంగా ఇసుకను పేదలందరూ పొందే అవకాశం కల్పించామన్నారు. డీఎస్సీ విద్యార్థులు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో దాదాపు 16,500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించడం జరిగిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం లో ఉన్న అన్న క్యాంటీన్లలో 5 రూపాయలకే అన్నం పెట్టి పేదల కడుపు నింపడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటీన్లను వచ్చే ఆగస్టు మాసంలో తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం సరిగా నీటి యాజమాన్యం చేయక పులిచింతలలో నీరు లేక కృష్ణ డెల్టాను ఎడారి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టో 30 నుంచి 40 టీఎంసీల నీరు నిలువ చేసుకోకుండా వచ్చిన వర్షపు నీటిని సముద్రంలోకి వదిలేసారని, ప్రస్తుతం అర టీఎంసీ కూడా నీరు లేదని దీంతో సాగునీటికీ, తాగునీటికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. ఆనాడు తాము నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా నీటిని వదలాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన అందుకు అంగీకరించి పట్టిసీమ నుండి ప్రకాశం బ్యారేజ్ కి నీళ్లు వదలడం జరిగిందన్నారు. అక్కడి నుండి ఇవాళ తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీళ్లు నింపుకోవడం జరుగుతోందన్నారు.

ప్రతిపక్షాలు విమర్శలు చేయకుండా వ్యవస్థను సజావుగా నడిపేందుకు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్యను అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మురుగు కాలువలలో పూడికలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు, మున్సిపల్ అధికారులకు ఇప్పటికే సూచించామని ఆ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి తగినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక నాయకులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల దర్శన టికెట్లు ఇచ్చే ఆన్లైన్ కౌంటర్ ఏర్పాటు చేయించండి

## ప్రజా దర్బారు లో వినతి పత్రం అందజేసిన పి. వి. ఫణి కుమార్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** టీటీడీ కళ్యాణ మండపం రిపేర్లు చేయించి ప్రజలకు ఉపయోగపడే విధంగా గతంలో మాదిరిగా దర్శన టికెట్లు, వసతి సౌకర్యములు, అర్జిత సేవల టిక్కెట్లు ఇచ్చే ఆన్లైన్ కౌంటర్ ఏర్పాటు చేయించాలని మంత్రి కొల్లు రవీంద్ర కు బ్రాహ్మణ సంఘం నాయకుడు, పి. వి. ఫణి కుమార్ ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ గతంలో మచిలీపట్నంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులు తిరుమల వెళ్లి మొక్కులు చెల్లించుకొనుటకు గాను 300 రూపాయల దర్శన టికెట్లు, ఇతర సేవా టిక్కెట్లు,, వసతి సౌకర్యములు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ప్రతిరోజు గతంలో టోకెన్లు ఇచ్చేవారని, గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సౌకర్యాన్ని తీసివేశారని అన్నారు. దీనితో ప్రజలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనము, వసతి కోసం తిరుమల లేదా తిరుపతిలో గాని, ఆన్లైన్ ద్వారా గాని దర్శనం టికెట్లు తీసుకోవలసి వస్తొందని, ఆన్లైన్లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం టిక్కెట్లు ఎప్పుడు ఓపెన్ చేస్తున్నారో కూడా ప్రజలకు సరిగా తెలియడం లేదన్నారు. ఆన్లైన్ టోకెన్లు పొందుటకు చదువురాని చాలామంది భక్తులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, అంతేకాకుండా సదరు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ప్రజలకు చాలా తక్కువ ఖర్చుతో ఫంక్షన్స్ చేసుకోవడానికి, వివిధ రకాల ఆధ్యాత్మిక సభలు నిర్వహించుకోవడానికి బస్టాండుకు అతి దగ్గరగా ఉండటం వలన చాలా సౌకర్యంగా అందుబాటులో ఉండేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం వారు సదరు టీటీడీ కళ్యాణ మండపమును పూర్తిగా మూసివేయడంతో మచిలీపట్నం పరిసర ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, టిటిడి కళ్యాణ మండపాన్ని రిపేర్లు చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి వినతి పత్రం ద్వారా తీసుకు వెళ్ళడం జరిగిందని, దీనిపై మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే స్పందించి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులతోనూ, దేవాదాయ శాఖ మంత్రితోను మాట్లాడి చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర తెలియజేశారు అన్నారు.

## శిశువును అపహరించిన సంఘటనపై మంత్రి ఆగ్రహం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శిశువును అపహరించిన సంఘటనపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహించారు. శిశువు అపహరించిన విషయంలో ఆసుపత్రి సిబ్బంది ప్రమేయం ఉందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మంత్రి వెల్లడించారు. ఇది పూర్తిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఫెయి ల్యూర్ అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సెక్యూరిటీ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బందిపై విచారణ చేపట్టి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. నిరంతరం ఆసుపత్రి పర్యవేక్షించే మానిటరింగ్ సిస్టం అమలుపరుస్తామన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం..



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం (నేడు) కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి : ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం ) ప్రతి సోమవారం ఉదయం 10 గంటల కు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నందున ప్రజలందరూ తమ తమ ఫిర్యాదులను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విన్నవించుకోవాల్సిందిగా విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**గన్నవరం, జూలై 14, మేజర్ న్యూస్ :** ప్రజా సమ స్యల పరిష్కారానికి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు గన్నవరం మండలం, చినఅవుటపల్లి గ్రామ పరిధిలో ఎస్ ఎం కన్వెన్షన్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన జ రిగే ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు జరుగుతుందని నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను నేరుగా నివేదించి పరిష్కారానికి అర్జీలు అందజేసి రసీదులు పొందాలని పేర్కొన్నారు. చట్టపరిధిలో అర్జీలను విచారించి త్వరగా పరిష్కారం అయ్యేటట్లు చూస్తామని వెంకటరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నెక్కలపూడి ఆర్నావ్ ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు



**నందిగామ, జూలై 14, మేజర్ న్యూస్:** పెనుగంచిప్రోలు జీఎస్ఆర్ గార్డెన్స్‌లో తేజ డి.వి.ఆర్ విద్యా సంస్థల అధినేత అక్కల రాంబాబు మనవడి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో భాగంగా వారి కుటుంబ సభ్యులు, తెదేపా నేతలతో కలిసి చిరంజీవి నెక్కలపూడి ఆర్నావ్‌ను అక్షింతలు వేసి శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, తంగిరాల సౌమ్య ఆశీర్వదించారు. ఆ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, విద్యా సంస్థలు అధినేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటాడుతూ గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నగర పరిధిలోని శారదానగర్ శివారు మంగలేరులో చేపలు వేటాడుతూ గల్లంతైన మైలా నాగశీను (28) మృత దేహం ఆదివారం తొమ్మిది గంటలకు లభ్యమైంది. ఉదయం నుంచి గజ ఈతగా ళ్ళు గాలించగా గల్లంతైన కొద్ది దూరంలో దొరికింది. ఇనకుదురు పోలీసులు కేసు నమోదు చేసి మృతుడు శ్రీను మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

## కొండపల్లిలో నేడు భారీ అన్నదానం

### హజరత్ జల్ జలాలే సాహెబ్ పంజా ఆధ్వర్యంలో ఏర్పాటు



**ఇబ్రహీంపట్నం, జులై 14, మేజర్ న్యూస్ :** కొండపల్లి పట్టణంలో మొహరం పండుగను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం, కొండపల్లి ప్రాంతాల్లో ముస్లింలు పీర్ల పంజాలు ఏర్పాటు చేశారు. మొహరం రోజుల్లో అతి ముఖ్యమైన 9వ రోజు సోమవారం కొండపల్లి పట్టణంలో ఘనంగా చేసేందుకు ఏర్పాటు చేస్తు న్నారు. అందులో భాగంగా హజరత్ జల్ జలాలే సాహెబ్ పీర్ల పంజా కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మొహర్రం తొమ్మిదో రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. త్యాగానికి ప్రతీకగా భావించే మొహర్రం పీర్లు దోషాలను తొలగించి శుభాలను కలుగజేస్తాయని అందరి నమ్మకం. కావున ఈ అన్నదాన కార్యక్రమంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మొహరం పండగ సందర్భంగా 7, 8, 9, 10 రోజుల్లో నిప్పుల గుండాలను తొక్కి ఆనాటి త్యాగాలను స్మరించుకుంటారు.

## ఎమ్మెల్యేకు ఆర్‌సీఎం చర్చి సంఘస్తుల ఆత్మీయ సన్మానం



**నందిగామ, జులై 14, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్.సీ.ఎం చర్చి సంఘస్తులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నందిగామ పట్టణంలో ఆర్.సి.ఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో సౌమ్య మాట్లాడుతూ, గతంలో తంగిరాల ప్రభాకరరావుతో ఉన్న ఆత్మీయత, అభిమానాలు తనపై సంఘస్తులు చూపుతున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ప్రభాకరరావు తో ఉన్న సత్సంబంధాలను కొనసాగిస్తూ ఏ కార్యక్రమం అవసరమైనా తను అందుబాటులో ఉంటానని వారికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పులుగు విజయ్ కుమార్, ఆర్. సి.ఎం. చర్చి కమిటీ సభ్యులు, సంఘస్తులతో పాటు పట్టణ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## బాలసౌరిని సన్మానించిన గుడి సేవ



**పెడన, మేజర్ న్యూస్ :** బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరిని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్‌ను పెడన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడిసేవ రామారావు ఘనంగా సత్కరించారు. ఆదివారం సాయంత్రం తోటమూల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కూటమి కార్యకర్తల సమావేశంలో వీరిని సన్మానించారు. ఎన్నికల్లో భారీ విజయాన్ని చవిచూచిన ఎంపీ ఎమ్మెల్యేలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల జిల్లా సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పరసా రాంబాబు ముచ్చర్ల మాజీ పీఎస్సి ఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడం మాస సారె



**కంచికచర్ల జూలై 14 మేజర్ న్యూస్ :** స్థానిక పెద్ద బజార్ లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి, ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ మాస సారె సమర్పణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. వందలాదిగా మహిళలు మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ కన్యకాపరమేశ్వరి ఆలయానికి సంబరంగా కాలినడకన తరలివెళ్లారు. భక్తిపారవశ్యంతో జై వాసవి, జై జై వాసవి అంటూ అమ్మవారిని స్తుతిస్తూ పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. తమ వెంట తెచ్చిన పూలు, పండ్లు, సారె, గాజులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సమర్పించారు. స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కూడా మహిళలతో పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండి రైతులు, ప్రజలు ఆనందంగా ఉండాలని, అన్ని రకాల వ్యాపారాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటూ అమ్మకు సారె సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రాజెక్టులు నిండుగా కళకళలాడాలని, అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే సౌమ్య ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రజలందరి మీద అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మహిళలతో కలిసి సౌమ్య పూజలు నిర్వహించారు. గతేడాది సైతం ఇలాగే అమ్మవారికి సారె తీసుకెళ్లామని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, ఎన్డీఏ కూటమి నేతలు పెద్ద యెత్తున పాల్గొన్నారు.






## దత్తాత్రేయ క్షేత్రంలో యాగంలో ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ, జులై 14, మేజర్ న్యూస్:** వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామం శ్రీ యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రంలో జరిగిన ఆప్తవాజపేయ, బృహస్పతి సవ యాగములలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. శోభకృత్ కార్తీక శుద్ధ పాడ్యమి మొదలు పౌర్ణమి వరకు జరిగనున్న యాగములను పురస్కరించుకొని గ్రామస్తులు, కూటమి నేతలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాంతీయ అభిమానంతో యాజుల కుటుంబ సభ్యులు ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఈ మహోన్నత ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. కూటమి పాలనతో ఏపీలో ఈ నెలరోజుల్లో 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని, అలాగే వృద్ధాప్య, వితంతు పింఛన్లను రూ.4000కు పెంచామని, దివ్యాంగుల పింఛన్‌ను రెట్టింపు చేసి రూ.6000కి పెంచినట్లు తెలిపారు. ఇక ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో మూలనపడిన రాజధాని అమరావతి పనులతో పాటుగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సీఎం చంద్రబాబు నేతృత్వంలో పునః ప్రారంభించినట్లు తెలిపారు.






## అమరవీర జవానును భరతమాత మరవదు

### ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత

**పెడన, మేజర్ న్యూస్ :** లద్దక్ సైనిక విన్యాసాలలో జరిగిన ప్రమాదంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ సాదరబోయిన నాగరాజుని ఈ భరతభూమి ఎన్నటికీ మరవదని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఎంపీ బాలసౌరి ఆర్మీ జవాన్ సాదరబోయిన నాగరాజు స్వగ్రామం చేవెంద్రలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి అన్నివేళలా సహాయకారిగా ఉంటామని ఎంపి బాలశౌరి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆర్మీ జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి, నాయకులు పాల్గొన్నారు.

## మొహర్రం అన్నదానానికి జనసేన శ్రీకాంత్ వితరణ



**ఇబ్రహీంపట్నం, జూలై 14, మేజర్ న్యూస్ :** కొండపల్లి మునిసిపాలిటీలో మొహర్రం పండుగను పురస్కరించుకుని నిర్వహించే అన్నదానం కోసం పంజా ముస్లింలకు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో - కన్వీనర్ బొళియశెట్టి శ్రీకాంత్ ఆదివారం వితరణ గావించారు. ఖిల్లా రోడ్డులో పంజా ముస్లిం సోదరులకు రూ.2 వేలు, ప్రజా వైద్యశాల వద్ద పంజా ముస్లిం సోదరులకు రూ.2 వేలు, హజరత్ జల్ జలే సాహెబ్ పీర్ల పంజా నిర్వాహకులకు 150 కిలోల బియ్యం, 15 కిలోల మంచి నూనె డబ్బా అందజేశారు.

# స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం సాంఘీక విప్లవం





## అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం సాంఘీక విప్లవం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం చల్లపల్లి పద్మావతి హాస్పిటల్ వద్ద జరిగిన స్వచ్ఛ సుందర చల్లపల్లి 3,176వ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి ప్రసంగించారు. మహోన్నత సేవా దృక్పథంతో పదకొండు సంవత్సరాల నుంచి ప్రతి రోజు తెల్లవారుజామున గ్రామ పరిశుభ్రత, సుందరీకరణకు స్వచ్ఛందంగా శ్రమిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు స్ఫూర్తిప్రదాతలుగా నిలుస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు గ్రామాల్లో చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రాలు, స్మశాన వాటికల నిర్మాణాలను ప్రోత్సహించినపుడు ఈ గ్రామంలో మన కోసం మనం ట్రస్ట్, స్వచ్ఛ సుందర చల్లపల్లి ఆధ్వర్యంలో డీఆర్కే దంపతుల సహకారంతో డంపింగ్ యార్డును, సంపద కేంద్రాన్ని, హిందూ స్మశాన వాటికను ఆదర్శంగా నిలిచే నిర్మాణాలు, పచ్చదన పరివ్యాప్తితో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు అమలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం, అడవుల పరిరక్షణ దిశగా దృష్టి సారించారన్నారు.

**జాతీయ స్థాయిలో గుర్తింపు**

పదకొండు సంవత్సరాల నుండి ఈ గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించి, ఎంతోమందిని ప్రభావితం చేసిందన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రానికే స్ఫూర్తినిచ్చిందన్నారు. గాంధేయ పద్ధతిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేసి చూపించిన గ్రామం చల్లపల్లి మినహా దేశంలో మరో గ్రామం లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంలో భాగంగా నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్ ప్లస్ గ్రామంగా గుర్తింపు తెచ్చినట్లు తెలిపారు. డీఆర్కే దంపతులు, స్వచ్ఛ కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రోత్సహించేందుకు లక్షలాది రూపాయలు నిధులు తెచ్చి సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. డీఆర్కే దంపతుల స్నేహితులు ఎంతోమంది ఈ గ్రామ అభివృద్ధికి ఉదారంగా లక్షలాది రూపాయలు విరాళాలు ఇచ్చి లక్ష్య సాధనలో భాగస్వాములు కావటం అపూర్వ ఘట్టమన్నారు. నేటి స్వార్థచింతన పెరిగిన సమాజంలో నిస్వార్థముగా డీఆర్కే ప్రసాద్ – పద్మావతి దంపతులు, స్వచ్ఛ కార్యకర్తలు చేస్తున్న సేవలు ఆదర్శనీయమ న్నారు. ఈ కార్యక్రమం గొప్ప ఆలోచనలను జాతికి అందించిందన్నారు.

**సంపూర్ణ సహకారం అందిస్తాం**

తాజాగా స్వచ్ఛ సుందర చల్లపల్లి, మన కోసం మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ స్మశాన వాటిక, నారాయణరావు నగర్ ముస్లిం స్మశానవాటికల అభివృద్ధికి కృషి చేస్తున్న డీఆర్కే దంపతులను అభినందిస్తూ ఈ కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తానని ప్రకటించారు.

**భవిష్యత్తులో విప్లవాత్మక నిర్ణయాలు**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యావరణ, అటవీ శాఖ మంత్రిగా నదుల ప్రక్షాళన, అడవుల పరిరక్షణ, ప్లాస్టిక్ నియంత్రణ చేపట్టిన నేపథ్యంలో భవిష్యత్తులో విప్లవాత్మక నిర్ణయాలు ఉంటాయన్నారు.

**రూ.5లక్షలు విరాళం అందించిన దాసరి రామ్మోహనరావు**

ఈ సందర్భంగా హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ తండ్రి, విశ్రాంత పీఈటీ దాసరి రామ్మోహనరావు రూ.5లక్షలు విరాళాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతులమీదుగా డాక్టర్ డీఆర్కే ప్రసాద్ – డాక్టర్ తరిగోపుల పద్మావతి దంపతుల సమక్షంలో కాంట్రాక్టరుకు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), డాక్టర్ దాసరి వరుణ్ దంపతులు, దాసరి చిన్నాజీ దంపతులు, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, శానిటరీ ఇన్స్ పెక్టర్ కే.సుధాకర్, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీ, ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన జనసైనికులు

**పెడన, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌ను స్థానిక 12వ వార్డు జనసైనికులు,టీడిపి, బిజెపి కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఇటీవల జరిగిన ఎన్నికలలో ఘన విజయాన్ని సాధించిన ఇద్దరికీ జన సైనికుడు కొనపరెడ్డి రంగయ్య ఆధ్వర్యంలో కాపుల వీధి యువజన సంఘం తరపున, కూటమి పార్టీల కార్యకర్తలు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఏమన్నా వెంటనే పరిష్కరించాలని ఎంపీ ఎమ్మెల్యేలను కోరేమన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వేణుగోపాల రావు, చందన నారాయణరావు, కాపుల వీధి యువజన సంఘం సభ్యులు, జనసైనికులు తదితరులు ఉన్నారు.

## త్వరలో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం



కృత్తివెన్ను జూలై 14 మేజర్ న్యూస్ : త్వరలో స్వచ్ఛమైన తాగునీరు అందించేలా అధికారులు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ నాగేశ్వరరావును కోరారు. ఆదివారం సీతనపల్లి వద్ద మెగా రక్షిత మంచినీటి పథకం చెరువుకు మోటార్లతో నీటిని నింపే కార్యక్రమాన్ని చేపట్టారు. పిన్నెంటి రత్తయ్య ఏఈ నాగేశ్వరరావుతో కలిసి మంచినీటి చెరువులో నీటి తోడకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో పట్టిసీమ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పట్టిసీమ నీరే తాగు, సాగునీరుగా ఆధారమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో త్వరలో మండలంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని తెలిపారు. పాడైన ఫిల్టర్ బెడ్ లను రిపేర్ చేయించటం జరుగుతుందన్నారు. మండలంలో అన్ని తాగునీటి చెరువులను నింపేందుకు కృషి చేస్తున్నట్లు ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ చంటి తదితరులు పాల్గొన్నారు.

## జీపీఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

### ఎస్టీయూఎఫ్ డిమాండ్



**నూజివీడు, మేజర్ న్యూస్:** ఉద్యోగుల జీవితాలను కాలరాసిన జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్)ను అమలు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం దుర్మార్గమని సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కెరగడ్డ సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ ను పునరుద్ధరించాలనేది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్ష అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జిపిఎస్ ను అమలు చేసేందుకు ప్రయత్నించిందని, పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా గతంలో జిఓను విడుదల చేయలేదని తెలిపారు. కూటమి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిపిఎస్ పై ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరైన పరిష్కారం చూపిస్తామని చెప్పడం జరిగిందని, కానీ ఇప్పుడు పాత తేదీతో జిపిఎస్ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇది ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసపుచ్చుటమేనని విమర్శించారు. ఈ గెజిట్ ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానంలోకి తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల ఆకాంక్ష నెరవేరుస్తామన్న ప్రస్తుత ప్రభుత్వం తక్షణమే ఈ గెజిట్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను పునరుద్ధరించడానికి సిపిఎస్ ఉద్యోగులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కొక్కెరగడ్డ సత్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



### గుడ్డేటి, ఓబిళ్ళనేని, ముల్లంగి, బొట్ల కుటుంబాలను

## అన్ని విధాలుగా అదుకుంటాం

### మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు మండలం గోపవరం, సూరేపల్లి గ్రామాలకు చెందిన టిడిపి కుటుంబం సభ్యులు అనారోగ్యంతో మరణించడంతో వారి వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. గోపవరం గ్రామానికి చెందిన గుడ్డేటి రవి కుమారుడు, సూరేపల్లి గ్రామానికి చెందిన ఓబిళ్ళనేని లక్ష్మీనారాయణ, ముల్లంగి పుల్లయ్య, బొట్ల జగన్నాధంలు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం మంత్రి పార్థసారథి ఇంటింటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబాలను అన్ని విధాలుగా అదుకుంటానని మంత్రి భరోసా ఇచ్చి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరణించిన పెద్దలందరూ పార్టీకి ఎంతో సేవలు చేసారని వారిని తాను, మా పార్టీ ఎన్నడికి



మరువలేమని వారి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదు కుంటుందని ఓదార్చారు. వారి కుటుంబాలకు ఏవిధమైన అవసరం ఉన్నా నన్ను నేరుగా కలిస్తే తగిన సహాయ సహకారం ప్రభుత్వం తరపున వెంటనే అందజేస్తానని భరోసా ఇచ్చారు. తదనంతరం మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించారు. మంత్రి వెంట గ్రామ పెద్దలు, నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యులుగా చేరండి



### రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమా పొందండి

### జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో - కన్వీనర్ బొలియశెట్టి శ్రీకాంత్ పిలుపు

**ఇబ్రహీంపట్నం, జూలై 14, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఆంధ్రా జోన్ కో – కన్వీనర్ బొలియశెట్టి శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన రూ.5 లక్షల జీవిత బీమా, రూ.50 వేల ప్రమాద బీమాతో కూడిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని కోరారు. సభ్యత్వ నమోదుకు ఆధార్ కార్డు, ఫొటో, మొబైల్ నెంబర్, నామిని పేరు, నామిని ఆధార్ కార్డుతో పాటు రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు జనసేన పార్టీలో సభ్యులుగా చేరేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు.

# ఏపీలో గత ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం

- కూటమి విజయంతో ప్రజల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన
- అధికారంలోకి రావడంతో పట్టిసీమ మళ్లీ జీవం పోసుకుంది
- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా





**నందిగామ, జులై 14, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామం శ్రీ యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రంలో జరిగిన ఆప్తవాజపేయ, బృహస్పతి సవ యాగములలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలు, గ్రామస్తులతో కలసి పాల్గొన్నారు. శోభకృత్ కార్తీక శుద్ధ పాడ్యమి మొదలు పౌర్ణమి వరకు జరిగనున్న యాగములను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఆయన మాట్లాడుతూ, సమాజ సంక్షేమాన్ని, ఈ ప్రాంత సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ యాజులు కుటుంబ సభ్యులు చేపట్టిన మహాయాగములు అభినందనీయమన్నారు. ఈ ప్రాంత వాసులుగా ఇటువంటి బృహత్కర కార్యక్రమాలు చేపట్టడం అందరికీ గర్వకారణమన్నారు. డ్రైవర్ లెస్ కార్లను తయారుచేస్తున్న ఈ తరుణంలో వాటిలో ప్రధానంగా ఈ ప్రాంతవాసి కీలకంగా ఉండటం మనందరి అదృష్టమన్నారు. ఆ కుటుంబ సభ్యులందరినీ ఒక్కసారి ఈ ప్రాంతానికి తీసుకువస్తే ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. రైల్వే మార్గాలు, విస్తరణ రహదారులు, పుణ్య గోదావరి జలాలను మన ప్రాంతానికి రానున్నాయని తెలిపారు. ప్రాజెక్టుల ప్రాధాన్యత తెలిసిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం దార్శనికత కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి కావడంతో పట్టిసీమ మళ్లీ జీవం పోసుకుందన్నారు. ఎక్కడ గోదావరి ఎక్కడ కృష్ణమ్మ? పట్టిసీమ ద్వారా రెండు నదులను అనుసంధానం చేసి చంద్రబాబు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం





**పెడన, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. ఈ మేరకు కట్లపల్లిలో గల ది పెడన ఫంక్షన్ హాలులో ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యలపై నాయకులకు విన్నవించుకుంటూ అర్జీలు ఇచ్చారు. స్పందించిన నాయకులు వెంటనే తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు ముందస్తు నష్ట పరిహారం అందించాలి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**పెనుగంచిప్రోలు జులై 14 మేజర్ న్యూస్ :** మండలంలో ముచ్చింతాల గ్రామంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ముచ్చింతాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ నుండి నష్టపరిహారం అందేలోపు నియోజకవర్గ రైతులకు నష్టం జరగకుండా ముందే ఇచ్చేందు సిద్ధమైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, రైతులు. వత్సవాయి మండలంలో పోలంపల్లి డ్యాం కరకట్ట మరమ్మతులు చేసేందుకు మునేరు ఆయకట్టు రైతులతో మాట్లాడటం జరిగింది. పోలంపల్లి డ్యాంలో తెలంగాణ రైతులు గండి కొట్టిన కరకట్టకు మరమ్మతులు చేస్తుంటే తెలంగాణ రైతు లు అడ్డుకుంటున్నారు. తమకు అందాల్సిన నష్టపరిహారం చెల్లించిన తర్వాతే మరమ్మత్తులు చేసుకోవాలని తెలంగాణ రైతులు చేస్తున్న డిమాండ్ నేపథ్యంలో వారికి డబ్బులు చెల్లించి కట్ట పనులు మొదలు పెట్టేందుకు రైతులతో శ్రీరాం తాతయ్య సమాలోచన చేశారు. తెలంగాణ రైతులకు చెల్లించాల్సిన 11 లక్షల నష్టపరిహారం నిధు లు మంజూరు ఆలస్యం కానున్న నేపథ్యంలో ఆ నిధులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మున్నేరు ఆయకట్టు రైతులు ముందస్తుగా చెల్లించేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయమై అయితే నాయకులు పొన్నం బాలాజీ, నరసింహారావు కొమ్మినేని సత్యనారాయణ, నలజాల రాజు పలువురు రైతులు ఎమ్మెల్యే తో జరిగిన చర్చలో పాల్గొన్నారు అనంతరం తెలంగాణ రైతులతో మాట్లాడేందుకు పెద్దమండవ వెళ్లారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఎగువ నుంచి దిగువకు నీరు వృధాగా పోతున్నం దున ఆ నీటిని కాలువకు మళ్ళించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసు కుంటున్నట్లు వివరించారు, అందుకు మేము ఆయకట్టు రైతులు సమిష్టిగా నిధులు సేకరించి ముందస్తుగా తెలంగాణ రైతులకు అందజేస్తున్నారని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ నన్ను టార్గెట్ చేసిందా?

### వేల్పుల రవికుమార్ ఘాటైన వ్యాఖ్యలు



**పెనుగంచిప్రోలు జులై 14 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైందా? అధికార పార్టీ వైసీపీ పార్టీ నాయకులను టార్గెట్ చేసిందా? ఒకరిపై ఒకరు సోషల్ మీడియాలో వీడియోలు సంధించడం దేనికి సంకేతం! మండలంలో గ్రామానికి చెందిన మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ తన వీడియో ద్వారా అధికార పార్టీ పై అనేక ప్రశ్నలు సంధించారు. తన వ్యక్తిత్వాన్ని ఇబ్బంది పెట్టాలని, తన పరువును తీయాలని, తనను చులకన చేయా లని, తనను హత్య చేయించాలని, రాజకీయాలలో తనను లేకుండా చేస్తే మీకు ఏ అడ్డుఉండదని కొంతమంది ముఠాగా తయారై మా మీద ఈ దాడులు చేసి నీచమైన వ్యాఖ్యలు చేసి వీడియోలు పెడితే మేము భయపడతామా? ఎవరిచరిత్ర ఏంటోతెలుసు అని ఆయన అన్నారు. ఎవరుపాపాలు చేశారో తెలుసునన్నారు అంటూ తనదైన శైలిలో ఆయన స్పందించారు.

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా కూటమి పాలన

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**కంచికచర్ల, జులై 14, మేజర్ న్యూస్ :** ఆదివారం టీడీపీ నాయకులు తంగిరాల సౌమ్య విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. 27వేల పైచిలుకు భారీ మెజారిటీతో తంగిరాల విజయం సాధించిన నేపథ్యంలో తొలిసారిగా కునికినపాడు గ్రామంలోకి వచ్చేసిన తరుణంలో నాయకులు, కార్యకర్తలు ఆనందంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తెలుగు మహిళలు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి తంగిరాల సౌమ్యకు పూలమాలలు, శ్యాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయమన్నారు. ఇంతటి భారీ మెజార్టీని ఇచ్చిన ప్రజలకు కృతజతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.



